
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI,

ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 31 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 273/ పేజీలు : 8 / వెల : రూ.5/-





చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతం చేసిన సంస్థకు 3 నెలల్లో 3400 కోట్ల లాభం

# ఉచిత గ్యాస్ సబ్సిడీ..

## పెట్రోలియం సంస్థలకు చెక్కు అందజేసిన సీఎం చంద్రబాబు

- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం పెట్రోలియం సంస్థలకు అందజేత
- ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు అయ్యే రూ.2,684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం
- మొదటి ఉచిత సిలిండర్‌కు ఖర్చు అయ్యే రూ.894 కోట్లను పెట్రోలియం సంస్థలకు ప్రభుత్వం అందించింది
- దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా అందించనుంది
- మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది
- 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని లబ్ధిదారులకు కల్పించింది
- గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులు సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది



**అమరావతి:** సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు పెట్రోలియం సంస్థలకు అందజేశారు. అమరావతిలోని సచివాలయంలో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందించారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు అయ్యే రూ.2,684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో మొదటి ఉచిత సిలిండర్‌కు ఖర్చు అయ్యే రూ.894 కోట్లను పెట్రోలియం సంస్థలకు ప్రభుత్వం అందించింది. దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా అందించనుంది. మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని లబ్ధిదారులకు కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులు సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది.



## తితిదే ఛైర్మన్‌గా

# బీఆర్ నాయుడు..

### పాలక మండలి సభ్యులు వీళ్లే

**అమరావతి:** తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పాలక మండలి నూతన ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు నియమితులయ్యారు. 24 మంది సభ్యులతో తితిదే పాలకమండలి ఏర్పాటు కానుంది. ఈ మేరకు తితిదే అధికారిక ప్రకటన విడుదల చేసింది.

జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట ఎమ్మెల్యే)
వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (కోవూరు ఎమ్మెల్యే)
ఎం.ఎస్ రాజు (మడకశిర ఎమ్మెల్యే)
పనబాక లక్ష్మి (కేంద్ర మాజీ మంత్రి)
జాస్తి పూర్ణ సాంబశివరావు
నన్నూరి నర్సిరెడ్డి (తెలంగాణ)
శ్రీసదాశివరావు నన్నపనేని
కృష్ణమూర్తి ( తమిళనాడు)
కోటేశ్వరరావు
మల్లెల రాజశేఖర్ గౌడ్
జంగా కృష్ణమూర్తి
దర్శన్. ఆర్.ఎన్ (కర్ణాటక)



..2వ పేజీలో

## 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా..

# ఆంధ్రప్రదేశ్

- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ
- ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 ప్రణాళిక
- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఏపీ అభివృద్ధే లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్
- వ్యవసాయం, ఆక్వా తదితర రంగాల్లో అభివృద్ధి సాధించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం సమావేశం

విజన్ డాక్యుమెంట్ 2047కు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం సమావేశం అయ్యారు.


**అమరావతి:** విజన్ డాక్యుమెంట్ 2047కు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం సమావేశమై చర్చించారు. అమరావతిలోని సచివాలయంలో జరిగిన ఈ భేటీలో నీతి ఆయోగ్‌కు సంబంధించిన సలహాదారు, డైరెక్టర్లతోపాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 ప్రణాళిక రూపొందించినట్లు సీఎం చంద్రబాబు వివరించారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఏపీ అభివృద్ధే లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్‌ను రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. వ్యవసాయం, ఆక్వా తదితర రంగాల్లో అభివృద్ధి సాధించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు సీఎం నీతిఆయోగ్ సీఈఓకు వివరించారు. పేదరిక నిర్మూలన, ఈజ్ ఆఫ్ లివింగ్, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, డెమోగ్రాఫిక్ మేనేజిమెంట్, డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి గ్రోత్ ఇంజిన్లతో వృద్ధిరేటు సాధించేలా ఈ ప్రణాళికలు రూపొందాయని, వీటిని సమర్థంగా అమలు చేసేలా కార్యాచరణ చేసినట్లు సీఎం తెలిపారు.



### తెలుగు ప్రజలకు సీఎం చంద్రబాబు దీపావళి

# శుభాకాంక్షలు

తెలుగు ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. "నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకొని సంతోషంగా నిర్వహించు కొనే వెలుగుల పండుగ దీపావళి. ఒక దీపాన్ని వెలిగించడం ద్వారా మన చుట్టూ ఉన్న చీకట్లను పారద్రోలినట్లుగా.. సూపర్-6 హామీల్లో భాగంగా 'దీపం 2.0' పథకంతో ఈ దీపావళి పండుగను మరింత కాంతివంతం చేస్తున్నాం. తెలుగింటి ఆడబిడ్డల కళ్లల్లో ఆనందం చూసేం దుకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. అర్హులైన మహిళలు ఇప్పటికే ఈ పథకానికి దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇది ఎంతో సంతోషించదగిన విషయం. వారి నుంచి వస్తున్న స్పందనతో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసేలా స్ఫూర్తిని పొందుతున్నాం. ఈ ఆనంద దీపావళి.. రాష్ట్ర ప్రజల జీవితంలో కొత్త వెలుగు లు నింపాలి" అని చంద్రబాబు ఆకాంక్షించారు.



## బెయిల్ రద్దవుతుందని సంతకం చేసినప్పుడు

# తెలియదా?: షర్మిల

- జగన్‌తో ఆస్తుల వివాదం నేపథ్యంలో ఆమె మరోసారి స్పందించారు
- ఈడీ అటాచ్ చేసింది షేర్లు కాదు.. రూ.32కోట్ల విలువైన కంపెనీ స్థిరాస్తి..
- షేర్ల బదలాయింపుపై ఎలాంటి ఆంక్షలు, అభ్యంతరాలు లేవు
- స్టేటస్‌కో ఉన్నది షేర్లపై కాదు.
- గతంలోనూ ఎన్నో కంపెనీల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది
- వాటికి స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్, బదిలీలు మాత్రం ఆపలేదు
- ఈడీ అటాచ్ చేసినందువల్ల షేర్ల బదిలీ చేయకూడదనడం హాస్యాస్పదం
- నాకు 100 శాతం వాటాలు బదలాయిస్తామని ఎంవోయూపై జగన్ సంతకం చేశారు

వైకాపా అధ్యక్షుడు జగన్ బెయిల్ రద్దుకు కుట్రగా ఆ పార్టీ నేతలు పేర్కొనడం ఈ శతాబ్దపు పెద్ద జోక్ అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.



**అమరావతి :** వైకాపా అధ్యక్షుడు జగన్ బెయిల్ రద్దుకు కుట్రగా ఆ పార్టీ నేతలు పేర్కొనడం ఈ శతాబ్దపు పెద్ద జోక్ అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్‌తో ఆస్తుల వివాదం నేపథ్యంలో ఆమె మరోసారి స్పందించారు. "ఈడీ అటాచ్ చేసింది షేర్లు కాదు.. రూ.32కోట్ల విలువైన కంపెనీ స్థిరాస్తి. షేర్ల బదలాయింపుపై ఎలాంటి ఆంక్షలు, అభ్యంతరాలు లేవు. స్టేటస్‌కో ఉన్నది షేర్లపై కాదు. గతంలోనూ ఎన్నో కంపెనీల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. వాటికి స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్, బదిలీలు మాత్రం ఆపలేదు. ఈడీ అటాచ్ చేసినందువల్ల షేర్ల బదిలీ చేయకూడదనడం హాస్యాస్పదం. నాకు 100 శాతం వాటాలు బదలాయిస్తామని ఎంవోయూపై జగన్ సంతకం చేశారు. బెయిల్ రద్దవుతుందని సంతకం చేసినప్పుడు తెలియదా?

..2వ పేజీలో

సూర్య



### దీపావళికి మట్టి ప్రమిదలు కావాలా..

# ఇక్కడికి వచ్చేయండి..!

**ఈ గ్రామంలో అడుగుపెట్టగానే స్వచ్ఛమైన మట్టి వాసన వస్తుంది..ఎటు చూసిన మట్టి పాత్రలే కనబడుతూ ఉంటాయి..మట్టి పాత్రల తయారీలో కళాకారులు బిజీబిజీగా ఉంటారు..అక్కడ ముఖ్యంగా దీపావళి సందర్భంగా ప్రమిదలు తయారు చేస్తారు. ఆ ప్రమిదలకు ఎక్కడలేని డిమాండ్ ఉంది.. ఎక్కడో తెలుసా?**



కరీంనగర్ సమీపంలోని ఆరేపల్లి గ్రామంలో తొంభై శాతానికి పైగా ప్రజలు వ్యవసాయం చేస్తూ జీవిస్తారు. ఇక్కడ కుమ్మరి వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న వారి సంఖ్య కూడ ఎక్కువగానే ఉంది. సుమారుగా ముప్ఫై కుటుంబాలు ఈ వృత్తినే నమ్ముకున్నారు. దీపావళి వస్తే చాలు.. ఈ గ్రామంలో ప్రమిదల తయారీలో కళాకారులు బిజిగా ఉంటారు. నెల రోజుల నుండే రోజుకు పన్నెండు గంటల పాటు శ్రమించి ప్రమిదలు తయారు చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి నాణ్యమైన మట్టిని తీసుకువచ్చి రెండురోజుల పాటు నానబెట్టిన తరువాత కాస్తా బురదగా మార్చి ప్రమిదలు తయారు చేస్తున్నారు. వివిధ రకాల ప్రమిదల ఆకారాలు తీర్చిదిద్దుతున్నారు. తెలంగాణలో ఈ కులవృత్తి తగ్గతూ వస్తుంది. అరేపల్లి లోమాత్రం ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి ఈ వృత్తిని నమ్ముకొని మట్టిపాత్రలు తయారు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రమిదల తయారీలో వీరి నైపుణ్యం కనబడుతుంది. ఒక్కో కళాకారుడు ప్రతిరోజు మూడువేలకి పైగానే ప్రమిదలు తయారు చేస్తున్నారు. ఎలాంటి మిషన్లు ఉపయోగించకుండా పూర్తిగా చేతి ఆధారంగానే డిజైన్లు రూపొందిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి వ్యాపారస్తులు ఇక్కడికి వచ్చి కొనుగోలు చేస్తున్నారు. అంతేకాకుండా కస్టమర్‌కి కూడా నేరుగా ప్రమిదలు కొనుగోలు చేస్తున్నారు. దీపావళి పండుగ వస్తే చాలు ఈ గ్రామంలో కోలాహలం కనబడుతుంది. చాలా ఏండ్లగా ఈ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నామని కళాకారులు చెబుతున్నారు.

### వజ్రాల వ్యాపారి ఇంట వేడుకల్లో

# ప్రధాని మోదీ..

**(మొదటిపేజి తరువాయి)** ఇవ్వాలనే సిద్ధాంతాన్ని సావ్జీ బలంగా నమ్ముతారు. అందుకే ఏటా సిబ్బంది కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కానుకలు అందిస్తున్నారు. 2011లో సావ్జీ పేరు తొలిసారిగా వార్తల్లో వచ్చింది. దీపావళి కానుకగా తన సిబ్బందికి ఖరీదైన బహుమతులతో పాటు బోనస్ కూడా అందించారు. ఆ తర్వాత 2015లో సిబ్బందికి 491 కార్లు, 200లకు పైగా ఫ్లాట్లను బహుమతిగా ఇచ్చారు. 2018లో ఏకంగా 1500 మంది ఉద్యోగులకు ఖరీదైన కానుకలు అందించారు. ఇందులో 600 మందికి కార్లు, 900 మందికి ఫిక్స్‌డ్ డిపాజిట్లు అందించారు. వీటిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా అందించడం విశేషం. దీంతో సావ్జీ పేరు దేశమంతా మార్మోగింది. అంతేగాకుండా పేద యువతులకు పెళ్లిళ్లు చేయడం, విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడం వంటివి కూడా చేస్తుంటారు. ఆయన సేవలకు మెచ్చి కేంద్ర ప్రభుత్వం ఆయన్ను పద్మశ్రీ పురస్కారంతో అభినందించింది.

### బెయిల్ రద్దవుతుందని సంతకం చేసినప్పుడు

# తెలియదా?: షర్మిల



**(మొదటిపేజి తరువాయి)** 2021లో రూ.42 కోట్లకు క్లాసిక్ రియాలిటీ, సండూర్, సరస్వతి షేర్లను విజయమ్మకు ఎలా అమ్మారు?బెయిల్ రద్దవుతుందని షేర్లు విక్రయించినప్పుడు తెలియదా?అలా అమ్మడం స్టేటస్ కోను ఉల్లంఘించినట్లు కాదా?షేర్ల బదిలీకి, బెయిల్ రద్దుకు సంబంధం లేదని మీకు తెలుసు. షేర్లు విక్రయించి ఇప్పుడు రాజకీయాలు చేస్తున్నారు. జగన్ బెయిల్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదని విజయమ్మకు తెలుసు." అని షర్మిల పేర్కొన్నారు.

# తితిదే ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు..

**(మొదటిపేజి తరువాయి)**



జస్టిస్ హెచ్‌ఎల్ దత్ (కర్ణాటక)
శాంతారామ్
పి.రామ్మూర్తి (తమిళనాడు)
జానకీ దేవి తమ్మిశెట్టి
బూంగునూరు మహేందర్ రెడ్డి (తెలంగాణ)
అనుగోలు రంగశ్రీ (తెలంగాణ)
బూరగాపు ఆనందసాయి (తెలంగాణ)
సుచిత్ర ఎల్ల (తెలంగాణ)
నరేశ్‌కుమార్ ( కర్ణాటక)
డా.అదిత్ దేశాయ్ (గుజరాత్)
సౌరభ్ హెచ్ బోరా (మహారాష్ట్ర)

### ఏపీలో ఉచిత గ్యాస్ సిలిండర్లను

# ఎలా పొందాలంటే ??

ఏపీ ప్రజలకు ప్రభుత్వం మరో గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వం దీపావళి ధమాకా వార్త చెప్పింది. ఈ నెల 29 నుంచి ఉచిత గ్యాస్ పథకం బుకింగ్స్ ప్రారంభమవుతాయని మంత్రి



నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈనెల 31 నుంచి మార్చి 31 వరకు మొదటి సిలిండర్ ఎప్పుడైనా తీసుకోవచ్చని అన్నారు. గ్యాస్ కనెక్షన్ ఉండి%ొ% తెల్ల రేషన్ కార్డు, ఆధార్ ఉన్నవాళ్లు ఈ పథకానికి అర్హులని అన్నారు. అర్హత ఉన్న ప్రతీ కుటుంబం అక్టోబర్ 31 నుంచి మార్చ్ 31 వరకు మొదటి సిలిండర్ ఎప్పుడైనా తీసుకోవచ్చని చెప్పారు. గ్యాస్ సిలిండర్ అందిన వెంటనే మీరు డబ్బు చెల్లిస్తే 48 గంటల్లో ప్రభుత్వం తిరిగి డీబీటీ ద్వారా నగదు వెనక్కి ఇచ్చేస్తుందన్నారు. గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే 1967 కు కాల్ చేసి సేవలు పొందొచ్చని మంత్రి చెప్పారు. వీలైనంత ఎక్కువ మందికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని.. ప్రస్తుతం 1.47 కోట్ల వైట్ రేషన్ కార్డ్స్ ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అధికారంలోకి వస్తే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఉస్తామని కూటమి హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు ఆ పథకాన్ని అమలుచేస్తూ చంద్రబాబు సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ దీపావళి నుంచి ఈ పథకం అమలులోకి వస్తుంది. అర్హులైన వారందరికీ ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వనుంది. ఈ పథకానికి ఏడాదికి 2వేల 684 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది.

### సికింద్రాబాద్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతి అరెస్టు.. స్కెచ్ మామూలుగా లేదుగా!

**బాధ్యత కలిగిన ప్రభుత్వ ఉద్యోగి అయుండి అక్రమాలకు పాల్పడింది ఓ సబ్ రిజిస్ట్రార్. ఎవరూ కనుక్కోలేరులో అనుకుంది ఇన్నాళ్లు. కానీ అనూహ్యంగా బండారం బయట పడటంతో కటకటాల పాలైంది. ప్రస్తుతం చంచలగూడ జైలులో ఊచలు లెక్కబెడుతూ..**

**జీడిమెట్ల, అక్టోబర్ 30:** మరో అవినీతి తిమింగలాన్ని అధికారులు అరెస్ట్ చేశారు. బతికున్న వ్యక్తిని మృతి చెందినట్లు నకిలీ పత్రాలు సృష్టించి, కాసులకు కక్కుర్తిపడి ఏకంగా రూ.కోటి విలువైన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసిన కేసులో ఓ సబ్ రిజిస్ట్రార్‌పై కేసు నమోదైంది. దీంతో పోలీసులు సదరు అవినీతి అధికారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ ఘటన సికింద్రాబాద్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. సికింద్రాబాద్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్‌గా ఉన్న జ్యోతి అనే అధికారి గతంలో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసింది. అయితే సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్న సమయంలో ఓ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో పోలీసులు ఆమెను మంగళవారం అరెస్టు చేశారు. హైదరాబాద్ నగరంలోని ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన లెండ్యాల సురేశ్ అనే వ్యక్తికి.. జీడిమెట్ల ఠాణా పరిధిలోని సుభాష్‌నగర్–వెంకటాద్రినగర్ సర్వే నంబరు 33/8, 33/11లలో రెండు వందల గజాల ఖాళీ స్థలం ఉంది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ. కోటి వరకు ఉంటుందని అంచనా. ఈ స్థలాన్ని స్థానిక నేత పద్మజారెడ్డి అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క కబ్జా చేసింది. అప్పట్లో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన జ్యోతి.. ఈ ల్యాండ్ రిజిస్ట్రేషన్ కోసం పద్మజా రెడ్డికి సహకరించింది. సురేశ్ 1992లో మృతి చెందాడని, మరో యువకుడిని తీసుకువచ్చి, అతడే వారసుడంటూ నకిలీ ధ్రువపత్రాలను జ్యోతి సృష్టించింది. ఈ మేరకు నకిలీ మరణ ధ్రువీకరణపత్రం, నకిలీ పాన్‌కార్డు, ఆధార్‌కార్డులు సృష్టించారు. వాటి సాయంతో పద్మజారెడ్డి సోదరి నాగిరెడ్డి కోమలకుమారి పేరిట గతేడాది ఫిబ్రవరిలో స్థలాన్ని రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. ఇటీవల ఆ స్థలం చుట్టూ గోడ నిర్మించడంతో అనుమానం వచ్చిన సురేశ్ ఆరా తీయడంతో అసలు మోసం బయటపడింది. దీంతో ఆగస్టు 16న జీడిమెట్ల పోలీసులకు సురేశ్ ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేపట్టిన ఇన్‌స్పెక్టర్ మల్లేశ్, ఎస్‌ఐ హరీశ్‌లు పద్మజారెడ్డి, ఆమెకు సహకరించిన మరో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణలో అప్పటి సబ్ రిజిస్ట్రార్ జ్యోతి పాత్ర కూడా ఉన్నట్లు తేలింది. దీంతో మంగళవారం పోలీసులు సికింద్రాబాద్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతిని అరెస్టు చేసి మేడ్చల్ జిల్లా కోర్టులో హాజరుపరిచారు. విచారణ నిమిత్తం కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆమెను చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# చంపుతామంటూ ఎమ్మెల్యేకు ఫోన్ బెదిరింపులు..

**వాట్సాప్ కాల్ చేసిన నంబర్ ౦44 కోడ్ ఉన్న దేశాన్ని వచ్చిందని గమనించి ఆ వివరాలను సేకరించారు. లండన్ కోడ్ గా గుర్తించిన పోలీసులు కాంటాక్ట్ నంబర్ ద్వారా జరిపిన ఆర్థిక లావాదేవీలను కూడా ట్రేస్ చేశారు.**

కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను బెదిరించిన కేసులో పోలీసులు దర్యాప్తు కొనసాగుతోంది. హెచ్చరించిన వ్యక్తిని గుర్తించడంలో సక్సెస్ అయ్యారు. నిందితుని నెంబర్ ఆధారంగా సాంకేతికతను అందిపుచ్చుకున్న కరీంనగర్ పోలీసులు అతని పూర్తి వివరాలను సేకరించారు. గత సెప్టెంబర్ 28న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ౦447886696497 నంబర్ నుండి వాట్సాప్ కాల్ వచ్చింది. రూ. 20 లక్షలు ఇవ్వాలని లేనట్టయితే మీ పిల్లలను అనాథలను చేస్తామని చెప్పి అగంతకుడు బెదిరించాడు. దీంతో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఎమ్మెల్యే. దీంతో భారతీయ న్యాయ సంహిత అనుసరించి పలు సెక్షన్ల కింద నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దీంతో సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించారు పోలీసులు. నిందితుడు రంగారెడ్డి జిల్లా బోడుప్పల్ లోని భవాని నగర్ కు చెందిన యాస అఖిలేష్ రెడ్డి(33)గా గుర్తించారు పోలీసులు. ప్రస్తుతం లండన్‌లో నివసిస్తున్న అఖిలేష్ రెడ్డి నెంబర్‌గా తేల్చారు. నిందితుడు లండన్ నుండే మేడిపల్లి సత్యంకు వాట్సాప్ కాల్ చేసినట్టుగా గమనించిన పోలీసులు అతనికి లుక్ ఔట్ సర్క్యూలర్ జారీ చేశారు. వాట్సప్ కాంటాక్ట్ నంబర్ ఆధారంగా పోలీసులు సైబర్ టెక్నాలజీ ద్వారా నిందితుని గురించి ఆరా తీయడం మొదలు పెట్టారు. అయితే వాట్సాప్ కాల్ చేసిన నంబర్ ౦44 కోడ్ ఉన్న దేశాన్ని వచ్చిందని గమనించి ఆ వివరాలను సేకరించారు. లండన్ కోడ్ గా గుర్తించిన




పోలీసులు కాంటాక్ట్ నంబర్ ద్వారా జరిపిన ఆర్థిక లావాదేవీలను కూడా ట్రేస్ చేశారు. బ్యాంకు ఖాతా నంబర్లను కూడా సేకరించిన పోలీసు అధికారులు అకౌంట్ ద్వారా పాస్‌పోర్టు నంబర్ సేకరించారు. పాస్ పోర్టులో ఉన్న వివరాల ద్వారా నిందితుని ఆచూకీ లభ్యం అయింది. దీంతో ప్రత్యేకంగా ఓ పోలీసు బృందాన్ని బోడుప్పల్ కు పంపించగా అఖిలేష్ రెడ్డి లండన్ లో ఉంటున్నట్టుగా పోలీసులు తెలుసుకున్నారు. అతను ఇండియాలోకి అడుగుపెట్టగానే అరెస్ట్ చేసేందుకు లుక్ ఔట్ సర్క్యూలర్ జారీ చేశారు. నిందితుడిని గుర్తించేందుకు సాంకేతికతను అందిపుచ్చుకుని సక్సెస్ అయ్యామని కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు.

### చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతం చేసిన సంస్థకు

# 3 నెలల్లో 3400 కోట్ల లాభం

చంద్రయాన్–3 మిషన్‌ను విజయవంతం చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే కాదు. ఈ మిషన్‌ను పూర్తి చేయడంలో ముఖ్యమైన సహకారం అందించిన కొందరు ప్రైవేట్ కంపెనీలు కూడా ఉన్నాయి. ఆ కంపెనీలలో ఒకదాని పేరు లార్సెన్ %ౖ% టూబ్రో అంటే ఎల్‌అండ్‌టీ. బుధవారం రెండో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. రెండో త్రైమాసికంలో కంపెనీ దాదాపు రూ.3400 కోట్ల లాభాన్ని ఆర్జించింది. రెండవ త్రైమాసికంలో కంపెనీ ఎలాంటి ఆదాయాల గణాంకాలను అందించిందో చూద్దాం.

**కంపెనీ భారీ లాభాలను ఆర్జించింది:** దేశంలోని అతిపెద్ద ఇన్‌ఫ్రా కంపెనీల్లో ఒకటైన ఎల్‌అండ్‌టీ, సెప్టెంబర్ 2024తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం 5 శాతం పెరిగి రూ.3,395 కోట్లకు చేరుకుంది. ఆదాయం పెరగడం వల్ల కంపెనీ లాభాలు పెరిగాయి. ఎల్ అండ్ టీ ఈ సమాచారాన్ని స్టాక్ మార్కెట్లకు అందించింది. ఏడాది క్రితం ఇదే కాలంలో కంపెనీ రూ.3,223 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. సమీక్షా కాలంలో కంపెనీ ఏకీకృత ఆదాయం ఏడాది క్రితం ఇదే కాలంలో రూ.52,157.02 కోట్ల నుంచి రూ.62,655.85 కోట్లకు పెరిగింది. సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఖర్చులు రూ.47,165.95 కోట్లతో పోలిస్తే రూ.57,100.76 కోట్లకు పెరిగాయి.



# నాడు ముంపు.. నేడు పెద్ద పులులు..

### మరోసారి కనుమరుగు కానున్న గ్రామం.. !

**దేశవ్యాప్తంగా పెద్దపులుల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఇందులో భాగంగానే దేశంలోని పెద్దపులుల అభయరణ్యాలలో నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్టీసీఏ) ప్రత్యేక చర్యలు చేపట్టింది.**

దేశంలోనీ అభయరణ్యాల్లో పులుల సంరక్షణకు అటవీ శాఖ ప్రయత్నాలు ప్రారంభించింది. అటు పులులకు, ఇటు మనుషులకు నష్టం జరగకుండా, పులుల ఆవాస ప్రాంతాన్ని పెంచడానికి చర్యలు చేపట్టింది. అయితే పులుల సంరక్షణ పేరు చెబుతేనే ఆ గ్రామం వణికిపోతోంది. నాడు ముంపు పేరుతో.. నేడు పులుల పేరుతో మరోసారి కనుమరుగు కానున్న ఆ గ్రామం విలవిలలాడుతోంది. ఆ పులులకు ఆ గ్రామానికి ఉన్న సంబంధం ఏంటి..? తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!



దేశంలో పెద్దపులుల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఇందులో భాగంగానే దేశంలోని పెద్దపులుల అభయరణ్యాలలో నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్టీసీఏ) ప్రత్యేక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో సింహభాగం పెద్దపులులున్న అమ్రాబాద్ టైగర్ రిజర్వులో ఇటీవల వీటి సంఖ్య మరింత పెరిగింది. పెద్దపులుల ఆవాసానికి ఎన్టీసీఏ పలు పథకాలను అమలు చేస్తోంది. దేశంలోనే అతి పెద్ద అభయరణ్యాలుగా పేరున్న నాగార్జునసాగర్, శ్రీశైలం నల్లమల అటవీ ప్రాంతంలోని కోర్ ఏరియాలో నివాసముంటున్న వారిని ఇతర గ్రామాలకు తరలించడంపై దృష్టి సారించింది. నల్లగొండ జిల్లా నేరేడుగొమ్మ మండలం అడవి లోపల ఉండే పొగిళ్ల, రేకులవలయం గ్రామాలను జాతీయ పులుల సంరక్షణ సంస్థ (ఎన్‌టీసీఏ) స్వచ్ఛంద గ్రామ తరలింపు కార్యక్రమం (వీవీఆర్‌పీ) కింద మైదాన ప్రాంతానికి తలించేందుకు కసరత్తు ప్రారంభించింది. నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో వాటి సంరక్షణతో పాటు అటవీ ప్రాంతంలో ఉన్న ప్రజలకు మెరుగైన జీవన స్థితిగతులను కల్పిం చేందుకు చర్యలు చేపడుతోంది. ప్రస్తుతం పొగిళ్ళలో రెండు వేల జనాభా ఉండగా 500 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఇక్కడి రైతులు నాగార్జునసాగర్ వెనుక జలాల నుంచి కిలోమీటర్ల మేర పైప్‌లైన్ ఏర్పాటు చేసుకొని రెండు వేల ఎకరాల్లో పంటలను సాగు చేసుకుంటున్నారు. ఇక్కడ మిర్చి, పత్తి అధికంగా సాగవుతుండటంతో పక్క గ్రామాల నుంచి కూడా కూలీలు ఇక్కడికి వచ్చి పనులు చేసుకుంటున్నారు. ఇప్పుడు గ్రామాన్ని అటవీ శాఖ అధికారులు ఖాళీ చేయమంటుండడంతో అందరి పరిస్థితీ అయోమయంగా మారిందనీ గ్రామస్తులు వాపోతున్నారు. తెలుగు రాష్ట్రాలను సస్యశ్యామలం చేసిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ఎందరో గ్రామాలు, ఇల్లు, భూములను త్యాగం చేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ముంపుకు గురైన సూర్యాపేట వాసులకు అప్పటి పాలకులు చందంపేట మండలం పొగిళ్లలో పునరావాసం కల్పించారు. అరకొర పునరావాసంతో 60 ఏళ్లు క్రితం చెట్లు, రాళ్లు రప్పలే ఉన్న ఈ ప్రాంతంలో గుడిసెలు వేసుకున్నారు. భూమిని బాగు చేసుకొని, వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. దీంతో పొగిళ్ల గ్రామానికి ఓ రూపం వచ్చింది. నాగార్జున సాగర్ వెనుక జలాల నుంచి దాదాపు 5 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ ఏర్పాటు చేసుకొని రెండు వేల ఎకరాల్లో మిర్చి, పత్తి పంటలను సాగు చేసుకుంటున్నారు. ఇప్పుడిప్పుడే బతుకు బండి గాడిలో పడుతున్న సమయంలో పులుల సంరక్షణ పేరుతో గ్రామాన్ని ఖాళీ చేయాలంటూ అటవీ శాఖ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. తాము ఎక్కడికీ వెళ్లేది లేదని, గ్రామాన్ని వదిలేది లేదని స్పష్టం చేస్తున్నారు. ఈ ప్రాంతం అమ్రాబాద్ పులుల అభయారణ్యం కావడంతో వాటి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. వాటి బారి నుంచి గ్రామస్థులను కాపాడేందుకు..గ్రామాన్ని అభయారణ్యంలో విలీనం చేసి వారిని సేఫ్ జోన్ కు తరలించేందుకు అటవీ శాఖ అధికారులు గ్రామసభ నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. పొగిళ్ల గ్రామం పూర్తిగా అభయారణ్యంలోకి విస్తరిస్తుందని, ఈ మేరకు ఇక్కడున్న వారు అంగీకరిస్తే దేవరకొండసమీపంలోని ముదిగొండ వద్ద పునరావాసం కల్పిస్తామని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందుకు భూమికి బదులు భూమి, ఇళ్లు,18 ఏళ్లకు పైబడిన యువతీ, యువకులకు అర్హతకు తగిన ఉద్యోగాలు, గ్రామానికి పూర్తిస్థాయిలో వసతులు కల్పిస్తామని చెప్పారు. బలవంతంగా ఎవరినీ పంపించదనీ, వారు అంగీకరిస్తేనే తరలిస్తామని అటవీ అధికారులు చెబుతున్నారు. ఇక్కడి ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తామని అటవీ అధికారులు చెబుతున్నారు. పొగిళ్ల తరలింపు ప్రక్రియ తన దృష్టికి వచ్చిందని, గ్రామం విడిచి వెళ్లేవారికి తనవంతు సహకారం ఉంటుందని, గ్రామంలో ఉన్నవారికి కూడా అండగా ఉంటామని స్థానిక ఎమ్మెల్యే బాలూ నాయక్ చెబుతున్నారు. పొగిళ్ల గ్రామస్తుల అభిప్రాయం మేరకు తరలింపు ఉంటుందని అంటున్నారు. గ్రామ తరలింపులో ఎలాంటి బలవంతం లేదని, అయితే పూర్తిస్థాయిలో పునరావసం కల్పించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. నాడు సాగర్ ముంపు బాధితులుగా, నేడు పులుల సంరక్షణ పేరుతో మరో ప్రాంతానికి తరలింపు ప్రతిపాదనతో తమ జీవితాలతో ఎలాంటి మలుపు తిరుగుతుందోనని పొగిళ్ల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో
# లేపాక్షి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

**హిందూపురం అక్టోబర్ 30సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి తహసీల్దార్ కార్యలయం ముందు బుధవారం ఎస్ ఫ్ ఐ నాయకులు ధర్నా నిర్వహించడం జరిగింది.



అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు బాబావలి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలి.జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ చదివే ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలిప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించాలి.ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు 3 వేలకు పెంచాలి. డిగ్రీ, ఇంజనీరింగ్,బి-ఫార్మసీ, వంటి ఉన్నత మైన విద్యచదువు తున్నావిద్యార్థుల పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ దాదాపుగా 3480 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉంది నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో సందర్భంగా అధికారం వస్తే నెల రోజుల్లో రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి గారు వాటి గురించి మాట్లాడడం లేదు ఇప్పటి 2024-2025 విద్య సంవత్సరం ప్రారంభమైనది 1,3,5 సెమిస్టర్ లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి సర్కిల్ వచ్చింది ఇప్పటికి కొన్న ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యం పెండింగ్లో ఉన్న మొత్తం డబ్బు చెల్లించాలని విద్యార్థులకు ఒత్తిడి గురిచేస్తుంది కానీ ప్రభుత్వం డబ్బులు జమ చేయడం లేదు డబ్బు కట్టాలని విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నారు ఇప్పటికి అయినా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అయినా స్పందించకపోతే నవంబర్ 6వ తేదీన చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది అదేవిధంగా ఎన్నిక సందర్భంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం రద్దు చేసింది నూతనంగా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పున ప్రారంభిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి గారు నారాలోకేష్ హామీ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం జరగబోయే క్యాబినెట్ సమావేశంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలనె విషయం చర్చించి హాస్టల్ విద్యార్థులకు నిత్యావసరాలు ధరలకు అనుగునంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ వర్తింపజేసేలా చూడాలని, అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం, వచ్చే విధంగా చూడాలని,ఈ అంశంపై చర్చించాలని సందర్భంగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి, ఎస్ఎఫ్ఐ లేపాక్షి మండల నాయకులు నందీష్,శేషు, దేవేంద్ర, నితిన్, యోగి, బాలాజీ, నరేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గర్జన భారీ బహిరంగ సభను
# విజయవంతం చేయండి



**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 30 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ ఎన్ఎస్పీ క్యాంప్ లో నవంబర్ మూడో తారీఖున జరిగే బీసీ గర్జన భారీ బహిరంగ సభకు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వడ్డెర కులస్తులంతా స్వచ్ఛందంగా హాజరై సభను విజయవంతం చేయాలని తెలంగాణ వడ్డెర హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుతల్ల మహేష్ పిలుపునిచ్చారు.

## పేదింటి ఆడపడుచులకు
# కళ్యాణ లక్ష్మీ పథకం ఓ వరం

**ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**మహబూబాబాద్ అక్టోబర్ 30 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని తహసీల్దార్ బి. విజయ అధ్యక్షతన స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ



లక్ష్మీ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా 19 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేసి అనంతరం మాట్లాడుతూ ఆడపిల్లల్నికన్నతల్లి దండ్రుల ఆర్థిక కష్టాలను తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మీ పథకాన్ని రాష్ట్రంలో గొప్పగా అమలు చేస్తున్నారని,పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేస్తూ రేవంత్ రెడ్డీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ దైవదినం, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్,బీజ్జా వెంకటేశ్వర్లు,కంబాల ముసలయ్య,తమ్మిశెట్టి వెంకటపతి,వేల్పుల శ్రీను,నాయిని శ్రీనివాస్ రెడ్డి,చెరుకుపల్లి నర్సయ్య,పగడాల శ్రీనివాస్,బత్తిని రామ్మూర్తి,పోలేబోయిన వెంకటేశ్వర్లు,గుంజా వీరస్వామి.తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు అందరికీ దీపావళి శుభాకాంక్షలు

**మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు**



**విజయవాడ అక్టోబర్ 30 సూర్య న్యూస్** దీపావళి పండుగ శుభ సందర్భంగా, మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు నగర ప్రజలకు మరియు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు తన శుభాకాంక్షలు తెలియజేసారు శ్రీ కృష్ణ భగవానుడి అస్సిసులతో ప్రతి ఇంట ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండా లని మనస్పూర్తిగా కోరుకుంటూ నగర ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు.

## మానవ మనుగడకు ప్రమాదకరంగా మారే యురేనియం త్రవ్వకాలకు
# కేంద్ర ప్రభుత్వ అనుమతులు నిలిపివేయాలి

**ప్రజలకు హాని కలిగించే యురేనియం త్రవ్వకాలను నిలిపివేయాలి..యురేనియం త్రవ్వకాల వల్ల ప్రజా జీవనం ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం**

**తాసిల్దార్ కార్యాలయం ముందు సి.పి.ఐ ఆధ్వర్యంలో ధర్నా**

**దేవనకొండ అక్టోబర్ 30సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ నందు ప్రజలకు హాని కలిగించే యురేనియం త్రవ్వకాలను నిలిపివేయాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం. నరసారావు, ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై. కండప్ప, మండల సహాయ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు లు డిమాండ్ చేశారు.బుధవారం సీపీఐ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు యురేనియం త్రవాకాలకు సంబంధించి చర్యలు తీసుకుంటున్నట్టు కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ పరిసర గ్రామాల ప్రజలు తీవ్రభయాందోళనలకు గురవుతున్నారని ఆరోపించారు. ప్రధానంగా కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ నందు యురేనియం త్రవ్వకాలకు అనుమతి ఇస్తే ప్రజల ప్రాణాలకు హాని కలిగించే యురేనియం ధాతువు వలన తీవ్ర ప్రాణాపాయ ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. అంతేకాక కప్పట్రాళ్ల, పి.కోటకొండ, చెల్లెలచెలిమెల, జిల్లేడుబుడకల తదితర రెవెన్యూ గ్రామాల రైతులకు చెందిన దాదాపు 2,000 ఎకరాల ఆయకట్టు విస్తీర్ణం దెబ్బతినే అవకాశాలు ఉన్నాయన్నారు. అలాగే యురేనియం ఉత్పత్తి కారణంగా ప్రవహించే వ్యర్థ పదార్థాలు సమీప కాలువల



ద్వారా చెంతనే ఉన్న హంద్రీ-నీవా కాలువలో చేరి కలుషితమై కాలువల ద్వారా ప్రవహిస్తూ హంద్రీ నది అలాగే తుంగభద్ర నది, కృష్ణానదుల ద్వారా సముద్రంలో కలిసే అవకాశం ఉన్నందున త్రాగునీటికి, సాగునీటికి ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందన్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రజల ప్రాణాలకు హాని కలిగించే ఏ చర్యకైనా విద్యార్థి, యువజన సంఘాలుగా వ్యతిరేకిస్తామని పేర్కొన్నారు. మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు యురేనియం త్రవ్వకాలకు అనుమతులు ఇవ్వకుండా నిలిపివేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో



ప్రజలను సమీకరించి సీపీఐ, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి. రాజశేఖర్, సిపిఐ మండల నాయకులు శేఖర్, వీరాంజనేయులు, భాష, మహేశ్వరప్ప,శ్రీరాములు, రామాంజనేయులు, భాస్కరు, శ్రీనివాసులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు రామంజి,నరేష్, సురేంద్ర, శ్రీరాములు, రవితేజ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుమీదకు వస్తున్న అంగళ్లు..
# వాహనదారులకు ఇబ్బందులు..!

**విడవలూరు అక్టోబర్ 30 సూర్య న్యూస్** వివిధ అంగళ్ళ నిర్వాహకులు తమ ఇష్టానుసారంగా రోడ్డు ఆక్రమించుకొని అంగళ్లను ఏర్పాటు చేసుకోవడంతో వాహనాల




రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న ఘటన మండలంలోని వావిళ్ళ ప్రధాన కూడలిలో చోటు చేసుకుంది.ఇటీవల ఈ ప్రాంతంలో దుకాణాన్ని ఏర్పాటు చేయడంతో జరిగింది. దంపూరి పంచాయతీ, వావిళ్ళ పంచాయతీ, అధికారులు ఎవరు పట్టించుకోవట్లేదు మా మాకు ఇబ్బంది కలుగుతుంది మహాప్రభో అంటున్న వాహనదారులు దీనిని అదునుగా చేసుకున్న కొందరు చిరు వ్యాపారులు స్థలాన్ని ఆక్రమించుకొని రోడ్డుపైకి అంగళ్లను ఏర్పాటు చేసుకున్నారు. దీంతో బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.అంగళ్లు రోడ్డు మీదకి రావడంతో ప్రజలు అంగళ్ళ వద్ద గుమకూడిన కారణంగా ద్విచక్ర వాహనదారులు కూడా వెళ్లేందుకు సరైన మార్గం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపైకి చోచ్చుకు వచ్చిన దుకాణం తొలగించి వాహనా గల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## రోడ్డు మధ్యలో కరెంటు పోల్
# ప్రజల ప్రాణాలకు ముప్పు..!

**ఎమ్మిగనూరు అక్టోబర్ 30 సూర్య న్యూస్** ఎమ్మిగనూరు బస్టాండ్ దగ్గరలో రాజేశ్వరి లాడ్జి ముందుగా గల రోడ్డుకు మధ్యలో ఉన్న కరెంటు పోల్ అటుగా వస్తున్న పొక్లిన్



ఢీకొట్టడంతో కరెంటు పోల్ డ్యామేజ్ అయ్యి క్రిందకు ఓరగడం వలన కరెంట్ షాక్ తో వాహనాలకు,ప్రజలకు ప్రాణాలకు ముప్పుందని బిఎస్ఎస్ ఎమ్మిగనూరు కార్యదర్శి ప్రసన్నకుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు.ఇంతటి ప్రధాన రహదారి గల రోడ్డుకు మధ్యలో కరెంట్ పోల్ ఎలక్ట్రికల్ అధికారులు ఎలా ఏర్పాటుచేస్తారన్నారు,ఇంతటి జన సమూహమున్న ప్రాంతంలో కరెంటుతో చలగాటమాడుతున్నారని మండిపడ్డారు.ఈ రోడ్డు స్థలాన్ని రాజేశ్వరి లాడ్జ్ ఆక్రమించుకోవడం వలనే ఇరుకుగా ఉందన్నారు.అంతేకాకుండా ఆర్టీసీ ప్రభుత్వ స్థలంలో రోడ్డు వరకు షాపులు ఏర్పాటు చేసి మరియు ఖాళీగా ఉండే స్థలంలో హొటళ్లకు పర్మిషన్లు ఇస్తూ రోడ్డును మరింత ఇరుకుగా చేశారన్నారు.రాజేశ్వరి హొటల్,ఆర్టీసీ నిర్ణయాలపై బిఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ సమస్యల పట్ల సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేస్తూ ప్రజల ప్రాణాల సంరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.

## రబీ సీజన్లో వేసిన పంటలను
# ఇన్సూరెన్స్ చేసుకోవాలి

**మండల వ్యవసాయం అధికారి శివ శంకర్**

**హాలహర్వి అక్టోబర్ 30సూర్య న్యూస్** రబీ సీజన్ లో శనగ జోన్న వేసిన పంటలను ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఏవో శివ శంకర్ అన్నారు.బుధవారం మేదేహల్,కామినహల్ గ్రామంలో పొలం పిలుస్తుంది .కార్యక్రమాన్ని




నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శివశంకర మాట్లాడుతూ రబి సీజన్లో రుణాలు తీసుకొని పంటలు పెట్టిన రైతులందరూ కామన్ సర్వీస్ సెంటర్ దగ్గరికి వెళ్లి శనగ,జొన్న పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు.దీనివలన వాతావరణంలో ఏమైనా అధిక వర్షాలు ఎక్కువగా వచ్చినా,వర్షాలు రాకపోయినా దిగుబడులు బాగా తగ్గినా పంటలకు ఇన్సూరెన్స్ వచ్చే అవకాశం ఉంటుందన్నారు.కావున ప్రతి రైతు కూడా రబి సీజన్లో వేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని రైతులందరినీ కోరారు. శనగ-420/- ఎకరాకు,జొన్న-297/- ఎకరాకు వేరుశనగ-480/- ఎకరాకు,వరి-630/- ఎకరాకు పైన తెలిపిన ప్రకారము వివిధ పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. పప్పు శనగ వీలైనంత వరకు వర్షాలు తగ్గిన తర్వాత, అక్టోబర్ 15 తర్వాత విత్తుకుంటే మంచిదిని రైతులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ సూరన్న, ఏఈఓ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## జిల్లా విద్యా శాఖ అధికారిని కలిసిన
# వ్యాయామ ఉపాధ్యాయ సంఘము సభ్యులు

**హిందూపురం అక్టోబర్ 30సూర్య న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా డిఈఓ ను బుధవారంజిల్లా వ్యాయమ ఉపాధ్యాయ సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.మన జిల్లాకు



వచ్చిన సందర్భంగా సాదరంగా ఆహ్వానం పలికాము.దాదాపు 15 నిమిషాలు పాటు జిల్లా విద్యా వ్యవస్థ గురించి మాట్లాడడం జరిగింది. ఆయన మాటల్లో మన వ్యాయామ ఉపాధ్యాయుల పట్ల చాలా అభిమానంగా ఉన్నట్లు తెలియ వచ్చింది.గతం లో ఏ విధంగా ఉన్నారో అదేవిధంగా మనం కూడా ముందుకెళ్దాం అని జిల్లా విద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సత్యసాయి జిల్లాఅధ్యక్షులు బి శివకుమార్, కార్యదర్శి కె వెంకటేష్, కోశాధికారి జి రామకృష్ణ, ఏ వేణుగోపాల్, డి దివాకర్ యాదవ్, నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయత లేని కరువు మండలాల ప్రకటన

**దేవనకొండ ను కరువు మండలంగా ప్రకటించాలి:సిపిఎం**

**దేవనకొండ అక్టోబర్ 30సూర్య న్యూస్** ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల్లో ఏమాత్రం శాస్త్రీయత లేదని కరువు వలన నష్టపోయిన మండలాలకు తీవ్రఅన్యాయం జరిగిందని సిపిఎం జిల్లా నాయకులు బి వీర శేఖర్ మండల కమిటీ సభ్యులు అశోక్,యూసుఫ్ భాష లు పేర్కొన్నారు దేవనకొండ మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం సాంకేతిక అంశాలను పరిగణలోకి తీసుకొని కరువు మండలాల జాబితా రూపొందించిందని కరువు వలన బాగా నష్టపోయిన మండలాలకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం నాయకులు జిల్లా నాయకులు బి వీరశేఖర్ మండల నాయకులు అశోక్ యూసుఫ్ భాష లు పేర్కొన్నారు ఈ మేరకు వారు మంగళవారంనాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూలై ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో పంటలకు తగ్గట్టు వర్షాలు రాలేదని ఆయా మాసాలలో రెండు మూడు రోజులలో వరుసగా కురిసిన వర్షపాతాన్ని ఆధారం చేసుకుని అధికారులు వర్షాభావ పరిస్థితిని లెక్క కట్టారని ఒకటి రెండు



రోజుల్లో కురిసిన వర్షం ఏమాత్రం పంటలకు సరిపోదని ఈ నేపథ్యంలోనే తీవ్రంగా పంటలకు మండలంలో నష్టం జరిగిందని వారు పేర్కొన్నారు మండలంలోని కప్పట్రాళ్ల ఈదుల దేవరబండ కోటకొండ బేతపల్లి చెలిమి చెలిమిలా బంటుపల్లి వెంకటాపురం గుండ్లకొండ తెర్నేకల్ పాలకుర్తి గుమ్మరాళ్ల కరివేముల తదితర గ్రామాల్లో తీవ్ర వర్షాభావా పరిస్థితులు నెలకొని పంటలు బాగా దెబ్బతిన్నాయని వేరుశనగ,పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిన్నవని చాలా తక్కువ దిగుబడి వచ్చిందని వారు పేర్కొన్నారు ప్రభుత్వం మరియు అధికారులు వాస్తవాలను గమనించి కరువు ప్రాంతా కరువు మండలాలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. పత్తికొండ సబ్ డివిజన్ పరిధిలో కరువు చాలా స్పష్టంగా నెలకొన్నదని పేర్కొన్నారు వెంటనే దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి మండల రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు.

## ఆకాశం మేఘావృతం...

# ఆందోళన చెందుతున్న రైతులు

**పాత దశకు వచ్చిన వరి పంట**

**చల్లపల్లి అక్టోబర్ 30 సూర్య న్యూస్:** వాతావరణంలో మార్పులు సంబంధించి ఆకాశం మేఘావృతం కావడంతో రైతులు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు పలు ఆటుపోట్లను ఎదుర్కొని అష్ట కష్టాలు పడి వడ్డీకి అప్పులు తీసుకుని వచ్చి పెట్టుబడి పెట్టి వరి పంట సాగు చేయగా పంట అంది వచ్చే సమయంలో ప్రకృతి కన్నెర్ర చేసే పరిస్థితి రావడంతో రైతులు కంటిమీద కునుకు లేకుండా ఆందోళనకు లోనవుతున్నారు గత కొన్ని సంవత్సరాల నుండి వరి పంట చేతికందే సమయంలో ప్రకృతి కన్నెర్ర చేయడం పంట పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతూ వస్తుంది ఈసారైనా వరి పంట చేతికి వచ్చి చేసిన అప్పులు తీరి కష్టాలు తీరతాయని ఆశ భావంతో రైతులు ఉన్నారు కానీ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి పంట పొలాలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం అందరికీ తెలిసిందే మరల ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై అక్కడక్కడ వర్షాలు కురుస్తూ ఉండడంతో రైతులు ఆందోళనకు లోన్ అవడమే కాకుండా పంట చేతికందే సమయంలో వర్షాలు కురవడంతో రైతాంగ పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుంది నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునే చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

# హరిత దీపావళిపై అవగాహన కార్యక్రమం

**అంగన్వాడి కేంద్రంలో ముందస్తు దీపావళి**

**మహానంది అక్టోబర్ 30 సూర్య న్యూస్:** బాణసంచాతో ఆరోగ్యానికి హానికరం అని అంగన్వాడి కార్యకర్త చంద్ర లీల అన్నారు. మహానంది మండలం అబ్బీపురం



గ్రామంలోని అంగన్వాడి సెంటర్ -2 లో హరిత దీపావళిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లలకు ముందస్తు దీపావళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు టపాకాయలు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణహిత హరిత దీపావళి వేడుకలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని అన్నారు. కలుషిత క్రాకర్లను పేల్చడం వల్ల శబ్దం, గాలి మరియు నీటి కాలుష్యం మాత్రమే కాకుండా, నేల కాలుష్యం కూడా ఏర్పడుతుంది మరియు మానవులు, జంతువులు మరియు పక్షుల జీవితంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది, తద్వారా పర్యావరణ వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ శాఖ మంత్రి నీ కలిసిన బిజెపి నాయకులు

**పామిడి అక్టోబర్ 30 సూర్య న్యూస్** పట్టణానికి చెందిన బిజెపి నాయకులు లక్ష్మీదేవి రాజశేఖర్ బుధవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు



అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ బీసీ సంక్షేమ చేనేత ఆర్థిక వెనుకబడిన వర్గాలను మీ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేసి అందరికీ రద్దు చేకూరేలా చూడాలని మంత్రిని సవితాకు తెలియజేశారు అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతోమందికి లబ్ధి చేకూరేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అందరికీ న్యాయం చేసే విధంగా పరిపాలన ఉండేవిధంగా చూస్తున్నారు ఏది ఏమైనా బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా పార్టీలకు అతీతంగా లబ్ధి చేకూరేలా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ25 లక్షల పరిధి కొనసాగించి వర్తించే


# రోగాలసంఖ్య కూడా పెంచాలి

**రాయలసీమ లో పూర్తిచేసిన మెడికల్ కళాశాలలో సీట్లు కేటాయించాలి**

**అనంతపురం లో ఎయిమ్స్ ఆసుపత్రి పెట్టాలి:**

**వైఎస్సార్సీపీ ఐటీవింగ్ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి**

**గుంతకల్లు అక్టోబర్ 30 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్య శ్రీ పరిధి ని గత ప్రభుత్వం పెంచిన 25 లక్షలను కొనసాగించాలని వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో



గుంతకల్లు పట్టంములో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వై.రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకోసం వైఎస్సార్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి పేదవారికి సామాన్యులకు ఆరోగ్య భరోసా నింపాడు దాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా 25 లక్షలకు పెంచి మరింత లబ్ది చేకూర్చారు. రోగాల సంఖ్యను కూడా ఎంతో పెంచి కొత్త 108 మరియు 104 వాహనాలను కొనుగోలు చేసి నూతన ఆసుపత్రులను నిర్మించారు. 17 మెడికల్ కాలేజీలు కట్టి వైద్య రంగానికి తిరుగులేని అభివృద్ధి చేశారు. 10,500 విలేజ్ క్లినిక్ లు , 550 అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మించాడు కనుక ప్రస్తుత ప్రభుత్వం వాటన్నింటిని మరింత అభివృద్ధి చేయాలన్నారు. ఆరోగ్య శ్రీ ఐదు లక్షలకు కుదించడం దారుణం అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, సుబ్బు, ఆచారి, జ్ఞానేశ్వర్ రెడ్డి, దేవేంద్ర ,వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా అమ్మకాలు జరపాలి:తాహసిల్దార్



**హిందూపురం అక్టోబర్ 30 సూర్య న్యూస్** లేపాక్షి మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకున్న దీపావళి టపాకాయలు షాపుల యజమానులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి అమ్మకాలు జరపాలని బుధవారం లేపాక్షి తాహసిల్దార్ సౌజన్య లక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఐ ప్రమీలమ్మ వీఆర్వో రమేష్ షాపులు యజమానులకు సూచనలు సలహాలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా షాపుల వద్ద ఇసుక నీటిని అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా షాపు యజమానులు పేర్కొంటూ నిబంధనకు విరుద్ధంగానే అమ్మకాలు జరుపుతామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో షాపుల యజమానులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఫ్టియూ నిరసన కార్యక్రమాలు

**దేవరపల్లి అక్టోబర్29 సూర్య న్యూస్** మండలం లో గౌరీ పట్నంకొండ గూడెం లో నిరసన కార్యక్రమం జరిగింది. దేశంలో పని ప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని దేశవ్యాప్తంగా ఈనెల 29 30వ తేదీలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపు జరిగింది మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ కేరళ ఉత్తరప్రదేశ్ అయోధ్యలో జరిగిన అత్యాచారాలపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలను మరింత చులకన చూడటం వలన అత్యాచారాలు హత్యలు గృహహింసలు వేధింపులు అధికమయ్యాయని విమర్శించారు ముఖ్యంగా మహిళలు పనిచేస్తున్న పని ప్రదేశాలలో వేధింపులు అధికమయ్యాయని అన్నారు క్యాజువల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఏ కార్మికులైన తన ఉద్యోగాలను కాపాడుకోవడానికి మహిళలుగా పని స్థలాలలో లైంగిక హింసను ఎదుర్కొంటున్నారని ఇది నర్సులు టీచర్లు ఐటీ నిపుణులు సినీ రంగాల్లో పనిచేస్తున్న వారు జూనియర్




డాక్టర్లు తదితర నైపుణ్య వృత్తులలో పనిచేస్తున్న వారు అందరు మహిళలు ఎదుర్కొంటున్నారని తమ ఉద్యోగాలను కాపాడుకోవడానికి కంటిన్యూ చేసుకోవడానికి కూడా ఈ పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఇది ఒక రోజు వారి వ్యవహారంగా మారిపోయింది. ఈ సమస్యను తాత్కాలిక ఉద్యోగులుగా పని చేసే పారిశుద్ధ్య కార్మికులు హౌస్ కీపింగ్ కార్మికులు ప్రభుత్వ రంగంలో పనిచేసే ఉద్యోగులు టైపిస్టులు బొగ్గు ఎన్టిపిసి లాంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలలోని వివిధ డిపార్ట్మెంట్లో పని చేసే కాంట్రాక్ట్ కార్మికులు స్కూల్ టీచర్స్ ఎంప్లాయిస్ చివరికి శాశ్వత ఉద్యోగులు కూడా ఈ హింస ఎదుర్కొంటున్నారని ఈ జాబితాకి అంతం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూడా అత్యాచారాలు హత్యలు మరింత పెరిగాయని పసిపిల్లలపై లైంగిక వేధింపులు కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా పెరిగాయని ఇవి నిరోధించడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయని మనువాద సిద్ధాంతం తోటి ముందుకు వెళ్తున్న పాలకులు మహిళలను చిన్న చూపు చూసే వైఖరి వలన ఈ అత్యాచారాల పెరగడానికి కారణం అవుతుందని ఇప్పటికైనా సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలను వారి హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు మహిళలు వారి సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు నాగేశ్వరావు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్నా నదినీ అక్రమించిన వారిపే

# చర్యలు తీసుకుంటారా...!

**లేకపోతే చోద్యం చూస్తారా..!**

**పామిడి అక్టోబర్ 30 సూర్య న్యూస్** పట్టణంలో కొంతమంది ప్రజాప్రతితులుగా ఉన్న సమయంలో పెన్నా నదిని రెండు ఎకరాలు పట్టా తీసుకొని 25 ఎకరాలు అక్రమించుకున్న



వారిపై చర్యలు తీసుకుంటారా చోద్యం చూస్తారా అని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు వివరాల్లోకి వెళితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్నా నదిలో కబ్జా చేసిన వారిని ఎవరిని వదలమని తాసిల్దార్ ఆరు టీములుగా విభజించి కొలతలు వేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని ఉద్దేశంతో ఎవరిని వదలకుండా నోటీసులు ఇస్తున్నారు కొంతమంది నాయకులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్న మాకేం తక్కువ అనే విధంగా వ్యవహరిస్తున్నారు ఏకంగా ఒక కుటుంబానికి చెందిన వ్యక్తులు పిల్లల బట్టీలు వ్యాపారం షెడ్లు వేసుకుని తోటలు చేసుకుని పెన్నాలదని దాదాపు 30 ఎకరాల అక్రమించిన ఎవరూ కూడా వారిని అడిగే నార్దులా లేకుండా పోయారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారా చోద్యం చూస్తారని గుసగుసలాడుతున్నారు ఏది ఏమైనా భూకబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటే అందరికీ బాగుంటుంది లేకపోతే మధ్యతరగతి వారిని మాత్రమే వేధింపులకు వేధింపులకు గురిచేసి డబ్బున్న వారికి వత్తాసు పలకకుండా అందరికీ సమ్యాయం చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## జిల్లాలో సామాజిక భవనాలకు కు

# పది కోట్లు విడుదల: ఎంపీ వల్లభనేని

**మచిలీపట్నం అక్టోబర్ 30 సూర్య న్యూస్:** సామాజిక భవనాల నిర్మాణం కోసం జిల్లాలో ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు ఇందుకోసం బందరు పార్లమెంట్ సభ్యులు



వల్లభనేని బాలసౌరి రూ.10.10 కోట్లు విడుదల చేసినట్లు వారు చెప్పారు. బందరు పార్లమెంట్ పరిధిలో మొత్తం ఏడు నియోజకవర్గాలలో 19 భవనాల నిర్మాణాల నిమిత్తం ఈ నిధులను విడుదల చేశారు. పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం గ్రామానికి 50 లక్షలు. బందరు నియోజకవర్గ ఎన్ గొల్ల పాలెంకి 60 లక్షలు 50వ డివిజన్ కు 50 లక్షలు భోగిరెడ్డిపల్లికి 50 లక్షలు నాగాయలంకకు కోటి శ్రీకాకుళం 50 లక్షలు నారాయణరావు నగర్ 50 లక్షలు గుడివాడ మున్సిపాలిటీకి 50 లక్షలు గుడ్లవల్లేరు మండలంవడ్లమన్నాడుకు 50 లక్షలు లక్ష్మీపురం కు 50లక్షలు పామర్రు నియోజకవర్గంలో పెద్దముత్తేవి కి కోటిన్నర కాజ 50 లక్షలు ఉంద్రపూడి 50 లక్షలు ఎలమర్రు 35లక్షలు గురువింద పల్లి 30 లక్షలు పెనమలూరు నియోజకవర్గం వేల్పూరు 50 లక్షలు కాటూరు 50 లక్షలు గన్నవరం నియోజకవర్గం బొమ్మూరు 25 లక్షలు కొత్తగూడెం 40 లక్షలు పురుషోత్తం పట్నం 20 లక్షలు మంజూరు అయ్యాయి. ఈ సమావేశంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించాలి

**కొవ్వూరు అక్టోబర్ 30 సూర్య న్యూస్ :** గోదావరి పుష్కరాలు 2027 కి సంబంధించి కొవ్వూరులో ఉన్న గోదావరిని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మరియు స్థానిక ఎమ్మెల్యే అయినా ముప్పిడి వెంకటేశ్వరరావుతో సమావేశమై బుధవారం నాడు పరిశీలించి



జరగబోయే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని వీటికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు గోదావరి సాన్నాలను ఆచరించే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఉండాలని ప్రణాళికలు రూపొందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సుస్మిత రాణి మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హుండీ ఆదాయం రూ.30,23 లక్షలు

**ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి**

**మహానంది అక్టోబర్ 30 సూర్య న్యూస్:** మహానంది దేవస్థానంలో కానుకల హుండీ లెక్కింపు ద్వారా రూ.30,23,514 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఈవో మాట్లాడుతూ.. ప్రధాన ఆలయాల్లో



భక్తులు 50 రోజులపాటు సమర్పించిన, హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలోని, అభిషేక మండపంలో సిబ్బందితో లెక్కించామన్నారు. స్వామి, అమ్మవారి ఆలయాలలోని హుండీలతోపాటు ఉభయ దేవాలయాల ఉండి లెక్కింపు నిర్వహించగా మహానంది దేవస్థానానికి రూ.30,23,514లక్షలువచ్చిందన్నారు. ఆలయాల ద్వారా రూ.29,28,740 వేలు అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.78,712 వేలు గోసంరక్షణ ద్వారా రూ.16,062 వేలు,వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖా నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సి.సురేఖ, మహానంది దేవస్థానం ఏఈఓ మధు,టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, భ్రమరాంబిక, తిరుమల బాలాజీ, బాలాజీ సేవా సమితి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిసిన

# ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 30 సూర్య న్యూస్** విజయవాడలో జల వనరుల శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో రైతు నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించి గత




ప్రభుత్వ హాయంలో నిలుపుదల చేసిన ముక్త్యాల ఎత్తి పోతల పథకం తిరిగి పునః ప్రారంభించాలని కంచల వేదాద్రి ఎత్తిపోతల పథకం మేజర్ రిపేర్లు వెంటనే చేపట్టి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని పోలంపల్లి డ్యామ్ ప్రాజెక్ట్ క్రొత్త డిజైన్ సక్రమంగా లేనందున పాత డిజైన్ ప్రకారం నిర్మాణం పూర్తి చేసి రైతులకు మేలు చేసే విధంగా వెంటనే పనులు చేపట్టాలని ఈ మూడు పథకాలకు సంబంధించి వెంటనే నిధులు మంజూరు చేయాలని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కోరారు. ఈ కార్యక్రమంలో వేగినేటి గోపాలకృష్ణమూర్తి పొన్నం నరసింహారావు విశ్వనాథం, బాలాజీ కృష్ణారావులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలు పరిష్కారం

**అయ్యేంతవరకు ఉద్యమం ఆగదు:డివిజన్ ప్రెసిడెంట్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 30 సూర్య న్యూస్** ఎల్ఐసి ఏజెంట్లు యొక్క డిమాండ్లను యాజమాన్యం పరిష్కరించేంత వరకు తమ పోరాటం ఆగదని డివిజన్ ప్రెసిడెంట్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో బుధవారం ఎల్ఐసి ఏజెంట్ల సమావేశం బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎం కొండయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూఎల్ఐసి పాలసీలపై జిఎస్టి రద్దు చేయాలని పాలసీలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని పాలసీలపై బోనస్ ను పెంచాలన్నారు. ఎల్ఐసి ఏజెంట్లకు జరుగుతున్న అన్యాయంపై తమ పోరాటం గత నెల రోజుల నుండి చేస్తున్నామన్నారు. ఈనెల 15, 18, 22, 25, 30 తేదీలలో గేటు మీటింగ్ ను నిర్వహించడంతోపాటు ఈ నెల 28వ తేదీ ఏజెంట్లు రెస్ట్ డే కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. తొందరలోనే ఎల్ఐసి మేనేజ్మెంట్ తో చర్చలు జరగనున్నాయని ఈ చర్చల్లో తమ సమస్యలు పరిష్కారం



అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా వ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్ల ఉద్యమం కొనసాగుతుందని త్వరలోనే ఎంపీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వినతి పత్రాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. తమ ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలు పరిష్కారం కోసం బ్రాంచ్ డివిజన్ జోనల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలతో పాటు ఎల్ఐసి సెంట్రల్ ఆఫీస్ కార్యాలయం ఐ ఆర్ డి ఏ ఐ కార్యాలయాల వద్ద శాంతియుతంగా ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కే శ్రీనివాస కుమార్ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె మారుతి, జోనల్ ఈసీ మెంబర్ పి సి వెంగళరావు డివిజన్ జాయింట్ సెక్రటరీ జి మురళి కృష్ణ ఎల్ఐసి బ్రాంచ్ సెక్రటరీ ఏ సైదులు ట్రెజరర్ టీ నరేంద్ర కుమార్, ఏజెంట్లు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఘనంగా న్యూక్లియన్స్ జూనియర్ కళాశాల

# వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథులుగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ మురళీధర్ రెడ్డి**

**నంద్యాల టౌన్ అక్టోబర్30 సూర్య న్యూస్** పట్టణంలోని స్థానిక పద్మావతి నగర్ నందు గల న్యూక్లియర్ జూనియర్ కళాశాల వార్షిక దినోత్సవాన్ని ఆర్ కే ఫంక్షన్ హాల్ నందు






ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి మరియు డైరెక్టర్ వాసుదేవ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మురళీధర్ రెడ్డిప్రారంభ ఉపన్యాసం ఇచ్చారు, ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని మంచి మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు.2024 లో జూనియర్ ఎంపీసీ విభాగంలో అత్యధికంగా స్నేహలత రెడ్డి, తస్నీమ్, కార్తీక.అలీనా కాటూన్ .465 /470మార్కులు జూనియర్ బైపీసీ విభాగంలో మహీన్ 435/440 మార్కులు జూనియర్ సీఈసీ విభాగంలో సాదియాసుల్తానా480/500 మార్కులు సాధించారు అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఫలితాలలో జిల్లాలోని అత్యుత్తమ మార్కులుసాధించినటువంటి సంస్థ న్యూక్లియస్ జూనియర్ కళాశాల గా పేర్కొన్నారు.మరియు మిగతా టాపర్స్ ని అభినందించారు.కళాశాల డైరెక్టర్ ఎన్. వి. వాసుదేవ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కళాశాలకు మంచి ఫలితాలు వచ్చేలా కృషిచేసిన బోధన మరియు బోధ నేతల సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల సలహాదారుడు ఎమ్.శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూ ఈ వార్షికోత్సవ వేడుక నిర్వహణ చాలా మంచి సంప్రదాయమని ఇలాంటి వేడుకలు విద్యార్థుల మధ్య మంచి ఆరోగ్యకరమైన బాంధవ్యాలు ఏర్పరచుకుంటారని ఈ కార్యక్రమాల కోసం విద్యార్థులు ఎలా కష్టపడ్డారు అలాగే జాతీయ స్థాయి పరీక్షల కోసం కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జీ. శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలో గత ఫలితాల కంటే అత్యధిక స్థాయిలో ఫలితాలు ఉంటాయని విద్యార్థులు కూడా చక్కటి ప్రణాళికతో కష్టపడుతున్నారని విద్యార్థులను ప్రశంసించారు.ఈ సందర్భంగా ప్రముఖ తెలుగు కవి, శత సన్మాన గ్రహీత కొప్పుల ప్రసాద్ ని ఘనంగా సత్కరించారు విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు సంబరాలు అంబరాన్ని అంటాయి.

## ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

**గుంతకల్లు అక్టోబర్ 30 సూర్య న్యూస్ :** గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయం ఎదుట బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ



సందర్భంగా ఫెడరేషన్ నాయ కులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న రూ.3,480 కోట్ల రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని,ప్రభుత్వ జూ నియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభిం చాలని, ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్స్ మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని. పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జర్ విడుదల చేయాలన్నారు. శిధిలావస్థలో ఉన్న సంక్షేమ హాస్టళ్లను ను పునర్నిర్మాణం చేయాలని, సంక్షేమ హాస్టళ్లల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, జీఓ నెంబరు 77 రద్దు చేయాలని, పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వైటి చెరువు రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసి గిరిజన గ్రామాలు చేతులు జోడిస్తూ

# సబ్ స్టేషన్ వద్ద ధర్నా

**అనంతగిరి అక్టోబర్ 30 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ ,పి ఓ కి చేతులు జోడించి నమస్కరిస్తూ కాశీపట్నం సబ్ స్టేషన్ వద్ద వినూత్నంగా నిరసన బూరిగ, చిన్నకోనెల



ఆదివాసి గిరిజన గ్రామాలు చేతులు జోడిస్తూ సబ్స్టేషన్ వద్ద ధర్నా అనంతగిరి మండలం కొండ శిఖర గ్రామాలైన బూరిగ చిన్న కోనల గ్రామాల్లో60 కుటుంబాలు 250 మంది జనాభా జీవనం సాగిస్తున్నారు మా గ్రామానికి సోలార్ ప్లాంట్ వరకు విద్యుత్ స్తంభాల పాతి విద్యుత్ లైన్ ఇచ్చారు. రెండు గ్రామాల్లో 4 నాలుగు కుటుంబాలు మాత్రమే కరెంట్ మీటర్లు ఇచ్చారు. మిగిలిన 54 కుటుంబాలు కరెంటు సౌకర్యమే లేదు.రాత్రి వేళలో కట్లపాములు మా ఇంట్లో ఒక చౌరబడి పాములు కాటు వేస్తున్నాయి.ఎప్పుడు విద్యుత్ స్తంభాలు వేసి మాకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తారని ఎదురు చూస్తున్నాము.విద్యుత్ శాఖ సిబ్బందికి23 కుటుంబాల వారు క్యాస్ట్ సర్టిఫికెట్ చేసి ఆధార్ కార్డు క్యాస్ట్ సర్టిఫికేట్ రెండు కలిపి గత రెండు నెలల క్రితం విద్యుత్ అధికారులకు ఇవ్వగా విద్యుత్ శాఖ అధికారి ఏఈ మాత్రం 4 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని వాటికే రిజిస్ట్రేషన్ చేసి స్తంభాలు వేసామని. చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.23 దరఖాస్తులు విద్యుత్ శాఖ లైన్మెన్ కి ఇస్తే మేము నాలుగు దరఖాస్తులు ఇచ్చినవని చెప్తున్నారు.విద్యుత్ శాఖ కార్యాలయం కెళ్ళి విద్యుత్ అధికారులు కలవుగా రెవెన్యూ కార్యదర్శి చేత మేము గ్రామంలో నివసించినట్టు సర్టిఫికెట్ ఇస్తేనే మీకు విద్యుత్ ఇస్తాము అని చెప్తున్నారు.రెవిన్యూ అధికారులకే అనేకసార్లు దరఖాస్తు చేసిన సర్టిఫికెట్ ఇవ్వడంలో నెలలో గడుస్తున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు రెవిన్యూ అధికారులు సమన్వయంతో మాకు విద్యుత్తు వచ్చేటట్లు చూసి వలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కి. ఐ టి డి ఓ పి ఓ కి చేతులు జోడి నమస్కరిస్తూ ఇప్పటికైనా మాకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఈ కార్యక్రమం లో నపర్తి సింహాచలం,బూరిగ పెంటయ్య సోముల శంకర్రావు,రొంపెల్లి పదే వార్డు సభ్యులు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురం బ్రాందీ షాపులోరూ 43 వేల చోరీ



**గోపాలపురం అక్టోబర్ 30 సూర్య న్యూస్:** గోపాలపురం బ్రాందీ షాపులో గుర్తు తెలియని వ్యక్తులు 43 వేల 200 రూపాయలు దొంగతనం చేసినట్లు ఎస్సై కె. సతీష్ కుమార్. తెలిపారు. బుధవారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం, బైపాస్ ఆనుకుని ఉన్న దుర్గాంబికా టౌన్షిప్ లో అర్ధరాత్రి బ్రాందీ షాప్ డోర్ పగలగొట్టి, నగదు రూ 15,600, మందు బాటిల్స్ 27,600 దొంగిలిచ్చినట్లు, బ్రాందీ షాపు సూపర్వైజర్ అడపా .ప్రకాష్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే సతీష్ కుమార్ తెలిపారు.

# దీపావళి టపాస్ పేలుళ్లు ముగ్గురికి తీవ్ర గాయాలు

**మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలింపు**

**మచిలీపట్నం క్రైమ్ అక్టోబర్ 30 సూర్య న్యూస్:** దీపావళి టపాస్ పేలి ముగ్గురు తీవ్ర గాయాలు పాలైన సంఘటన కృత్తివెన్ను మండలం నిడమర్రు గ్రామంలో








చోటుచేసుకుంది.సేకరించిన వివరాల మేరకు నిడమర్రు గ్రామంలో కొందరు ఓ ఇంటిలో దీపావళి మందు గుండు సామాగ్రి అమ్మకాలు చేపట్టారు.అకస్మాత్తుగా మందు గుండు సామాగ్రిలో పేలుళ్లు సంభవించడంతో ఆ ప్రాంత వాసు భయభ్రాంతులకు గురయ్యారు. పెద్ద ఎత్తున శబ్దం అక్కడ నుండి వెలువడటంతో అక్కడ ఏమి జరిగిందో అర్థం కాని పరిస్థితి ఏర్పడటమే కాకుండా ఆ ప్రాంతంలో ఉన్నవారు ప్రాణభయముతో ఉరుకులు పరుగులు పెట్టారు. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్ర గాయాల పాలవగా వారిలో మైనర్ బాలుడు ఉన్నాడు తీవ్ర గాయాలు పాలైన వారిని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గాయాల పాలైన వారిలో ఉన్న మైనర్ బాలుడు మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు అధికారులు దీపావళి సందర్భంగా మందు గుండు సామాగ్రి అమ్మకాలు చేపట్టేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలపడం తప్ప పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నయని పలువురు తెలుపుతున్నారు.కొద్ది క్షణంలోనే ఇలాంటి దారుణమైన సంఘటన చోటు చేసుకోవడంతో ఆ ప్రాంతవాసులు బితిల్లిపోయారు.ఇప్పటికైనా అధికారులు దీపావళి మందు గుండు సామాగ్రి అమ్మకాల కేంద్రాలను పరిశీలించడంతో పాటు నిబంధనల మేరకు చేయవలసిన ఏర్పాట్లు చేసేలా చర్య తీసుకోవాలని ఈ సంఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఏపి స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళ

**ఆలూరు అక్టోబర్ 30 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు నవంబర్ 2వ తేదిన జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్ ఆనంద్ రాజ్ కుమార్, కళాశాల




| Company Name | Job Role | Qualification | Salary | Work Location | Vacancies | Gender | Age |
|---|---|---|---|---|---|---|---|
| Young India | Sales Trainee Manager | SSC, Inter, Any Degree | 10,000 to 15,000/- pm+ Free Food & Accomodation | Kadapa & Tirupati | 50 | Male & Female | 18-28 |
| Shri Ram Chits & Life Insurance | Marketing Executive | Any Degree | 18,000/-pm + incentives | Adoni, Aspari Chippagiri, Halaharvi, Holagunda, Alur | 25 | Male | 21-35 |
| | Managers | Any Degree (Experienced Required) | 22,000/- pm +Incentives | Across Kurnool District | | | |

ప్రిన్సిపాల్ వి.రమాదేవి అన్నారు. బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ,యువకులు శనివారం ఉదయం 9గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో శ్రీరామ్ చిట్స్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్,యంగ్ ఇండియా కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు.జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్,ఏదైనా డిగ్రీ, చదివి 18-35 సంవత్సరాల లోపు వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈ జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 నుండి 22వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాల కోసం 9010003132 నంబర్ ను సంప్రదించగలరన్నారు.

### దేశంలోనే 70 ఏళ్లు పైబడిన ప్రతి వృద్ధుడికి

## ఆయుష్మాన్ వయా వందన కార్డ్

**బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం**

**కావలి అక్టోబర్ 30 సూర్య న్యూస్** భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం బ్రహ్మానందం మాట్లాడుతూ దేశంలో 70 ఏళ్ళు దాటిన వృద్ధులకు



ఉచితంగా ఐదు లక్షల ఆరోగ్య భీమా, ఆయుష్మాన్ భారత్ స్కీమును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని తెలిపారు.70 ఏళ్ళు దాటిన వృద్ధులందరికీ ఉచితంగా ఐదు లక్షల ఆరోగ్య భీమా కవరేజ్ అందించే ఆయుష్మాన్ భారత్ జన్ ఆరోగ్య స్కీమును భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. సామాజిక ఆర్థిక పరిస్థితులకు సంబంధం లేకుండా అందరికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.ధన్వంతరి జయంతి తొమ్మిదవ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకం వృద్ధుల ఆరోగ్య సంరక్షణలో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుందని తెలిపారు. మూడోసారి అధికారంలోకి వస్తే 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ ఆయుష్మాన్ యోజన పరిధిలోకి తీసుకొస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చినట్లు అయిందని తెలిపారు.కుటుంబ ప్రాతిపదికన రూ. 5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కవరేజీతో 6 కోట్ల మంది వృద్ధుల పాటు సుమారు 4.5 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చడంఈ పథకం లక్ష్యం. ప్రతి ఒక్కరు వృద్ధుడు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, కూరాకుల సవీంద్ర, కిసాన్ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి మంగమూరి వెంకట్ రెడ్డి, దేవాండ్ల రాకేష్, మేదరమెట్ల మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

**సమగ్ర కులగణన అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి:బీసీ నేత లింగంగౌడ్**

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 30 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో కుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన లింగంగౌడ్



మాట్లాడుతూ నవంబర్ 6నుంచి కులగణన సర్వే ప్రారంభమవుతుంది. స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మొదటి కులగణన సర్వే గనుక ఈ సర్వేను బీసీ కమిషన్ అత్యంత ప్రతిష్టా త్మకంగా శాస్త్రీయంగా, హేతుబ ద్ధంగా నిర్వహించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడాలన్నారు.సమగ్ర కులగణనుపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించాలని మీడియా ద్వారా ప్రతి పల్లెకు, ప్రతి గూడెంకు ప్రతి బస్తికి చేరుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించడానికి కమిషన్ ప్రణాళిక రూపొందించాలని వారు కోరారు.సమగ్ర కులగనకు తక్షణమే ప్రశ్నావళి ని రూపొందించి మార్గదర్శకాలు విడుదల చేయాలన్నారు.ఊరురా దండోరా వేయించి సుశిక్షులైన ఉద్యోగులను నియమించి చాలా సూక్ష్మంగా నిశితంగా కులాలను వారి సామాజిక ఆర్థిక రాజకీయ స్థితిగతులను లెక్కించాలని ఆయన కోరారు.డిటిఎఫ్ నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ కులగణన అనేది బీసీల యొక్క సామాజిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, గుండు శ్రీరాములు గౌడ, సంఘం నాయకులు, మున్నూరు కాపు సంఘం నాయకులు కంచి సత్యనారాయణ,జ్వాలా వేంకటేశ్వర్లు,పద్మశాలి సంఘం నాయకులు తిరందాసు వేణుగోపాల్,రజక సంఘం నాయకులు ఎర్రబెల్లి దుర్గయ్య,బొల్ల రామ నరసయ్య పద్మశాలి సంఘం నాయకులు, మున్నూరు కాపు సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు పందిరి వేణు,యాదవ సంఘం డివిజన్ అధ్యక్షులు చిమట ఎర్రన్న,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్ గౌడ్ ,మందాది శంకర్,కొత్త వెంకట్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు,నల్లగంతుల నాగభూషణం వేమవరపు భీమరాజు ,నరేందర్ మండలి సావిత్రి ,ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ ,కంపసాటి మధుసూదన్ యాదవ్ ,రేపల్లి సత్య ప్రకాష్ నాయుడు ,భూపతి నరేష్ గౌడ్, దోనేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కావలి పట్టణంలో కిడ్నాప్ అయినా బాలుడు కేసును చేదించిన పోలీసులు

**అభినందనలు తెలిపిన కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి**





**కావలి అక్టోబర్ 30 సూర్య న్యూస్** కావలి నియోజక వర్గం వెంగళరావు నగర్ కి చెందిన 14 నెలల బాలు డును గుర్తుతెలియని వ్యక్తులు తీసుకెళ్లిన సంగతి తెలిసిందే ..ఆ కేసును చేదించి24 గంటలు గడవకముందే వెంగళరావు నగర్ లో అపహరణకు గురైన బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన కావలి పట్టణ పోలీస్ అధికారులకు అభినందనలు తెలిపేరు కావలి వైఎస్ఆర్సీపీ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి..బాలుడు (పల్లపు తేజ) కిడ్నాప్ కి గురి అయిన అప్పటినుంచి పోలీసులు పడ్డ శ్రమకు ఫలితం బాలుడు క్షేమం గా ఇంటికి చేరుకోవడం ఆనందనీయమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు..అలాగే కావలి పట్టణంలోని నిఘా నేత్రాలు ఈ కేసు చేదించడం లో ప్రథమ పాత్ర పోషించాయన్నారు.ఇలాగే పోలీసు ఉన్నతాధికారులు కావలి పట్టణంలో మరింత తమ సేవలు అందించే విధంగా కృషి చెయ్యాలని కోరారు.

# బాలుడు కిడ్నాప్ కేసులో నలుగురు అరెస్ట్

**కిడ్నాపర్లను పట్టించిన సీసీ కెమెరాలు...సోషల్ మీడియా సహకారంతో నిందితులు దొరికారు... కావలి పట్టణ పోలీసులు కృషి...బాలుడు క్షేమం**

**కావలి అక్టోబర్ 30 సూర్య న్యూస్** పట్టణంలోని వెంగళరావు నగర్ లో రెండు రోజులు కిందట 14 నెలల నిందితుడిని కిడ్నాప్ చేసిన కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు కావలి డిఎస్పి శ్రీధర్ తెలిపారు.బుధవారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన వివరాలు తెలుపుతూ కావలి కి చెందిన శెట్టిపల్లి స్వరూప షేక్ నజీమ్ పేరునంపాటి అశోక్ ఏఎస్పేటకి చెందిన నలుగురు పథకం ప్రకారమే కావలి పట్టణ వెంగళరావు నగర్ కు చెందిన పల్లపు రాజేశ్వరి అనే ఆమె 14 నెలల బాలుడుతో కలిసి నివాసం ఉంటున్నారని ఆమె భర్త బేల్దారి పని నిమిత్తం 10 రోజుల కిందట హైదరాబాద్ వెళ్లినట్లు చెప్పారు. అయితే సోమవారం నాడు మధ్యాహ్నం 2:30 నిమిషాల ప్రాంతంలో తన బాబును ఉయ్యాలలో నిద్రపుచ్చి బాబు నిద్రలో జారుకున్నాడని ఇంటి గదిలో బాబును ఉంచి గడియ పెట్టి బాత్రూంలోకి స్నానం చేయుటకు వెళ్లినట్లు స్నానం, అనంతరం తిరిగి వచ్చి చూడగా ఉయ్యాలలో బాబు కనపడకపోవడంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన బాబుని ఎత్తుకెళ్లి ఉంటారని అనుమానంతో కావలి పట్టణం లోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టడం జరిగిందని తెలిపారు .అయితే కేసు నమోదు చేసిన టూ టౌన్ ఎస్ఐ వెంటనే దర్యాప్తు ప్రారంభించారని చెప్పారు.. నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్




ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ మరియు నెల్లూరు రూరల్ డిఎస్పి కావలి డిఎస్పి పర్యవేక్షణలో కావలి టూ టౌన్ సిఐలు శ్రీనివాసులు గిరిబాబు, వన్ టౌన్ సిఐ ఎండి ఫిరోజ్, కావలి రూరల్ సర్కిల్ సీఐ మరియు ఎస్సైలు సుమన్ తిరుమలరెడ్డి , బొజ్జ నాయక్ మరియు సిబ్బంది అలాగే నాలుగు టీములుగా ఏర్పడి కిడ్నాప్ అయిన బాలుని 24 గంటల్లోపు ముద్దాయిలను పట్టుకోవడం జరిగిందని తెలిపారు.. అయితే వీరు కందుకూరు గ్రామ శివారులో దొరకడం జరిగిందన్నారు. బాబుతో కనపడిన ముద్దాయిలను వారి వద్ద నుండి బాబును స్వాధీనం పరుచుకొని మంగళవారం రాత్రి 9:30 సమయంలో తల్లిదండ్రులకు బాబును అప్పజెప్పడం జరిగిందని తెలిపారు.. ముద్దాయిలను విచారించగా స్వరూప తనకు గతంలో పరిచయమై ఉందని అయితే ఉపేంద్ర అను అతను తనకు పిల్లలు లేని కారణంగా పెంచుకోవడానికి పిల్లలు కావాలని స్వరూపను అడగగా ఆమె ఆరోజు నిరాకరించిందని, అయితే కేవలం 1,10,000కి బాబును కిడ్నాప్ చేసి వింజమూరు కి చెందిన ఉపేంద్ర కు అమ్మి వేయడం జరిగిందని తెలిపారు.. సోషల్ మీడియా వేదికగా ఎప్పుడైతే బాబు కిడ్నాప్ వార్త చెక్కర్లు కొట్టిందో అప్పుడు కిడ్నాప్ చేసిన నిందుతులు భయంతో పరారయ్యారు అన్నారు. నిందితులను పట్టుకోవడానికి సీసీ కెమెరాలు చాలా బాగా పనిచేశాయని చెప్పారు.. పై తెలిపిన ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఉన్న 1,10,000 నగదును స్వాధీన పరుచుకోవడం జరిగిందని అన్నారు.. కావలి పట్టణంలో ఇలాంటి సంఘటనలు జరిగితే ఉపేక్షించమని కావలి డిఎస్పీ హెచ్చరించారు.

### రెడ్ క్రాస్ ఉద్యమ ప్రారంభకులు హెన్రీ డునాంట్

# వర్ధంతి నివాళులు

**కావలి అక్టోబర్ 30 సూర్య న్యూస్** ప్రపంచంలోనే అతిపెద్ద మానవతా ఉద్యమం ' రెడ్ క్రాస్ ' స్థాపకులు జీన్ హెన్రీ డునాంట్ వర్ధంతి సందర్భంగా కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ, హెన్రీ డునాంట్ 1863 లో రెడ్ క్రాస్ ఉద్యమానికి నాంది పలికారని, యుద్ధంలో గాయపడ్డ సైనికులకు వైద్య సేవలు అందించడానికి ప్రారంభించిన రెడ్ క్రాస్ నేడు విశ్వవ్యాప్తంగా అతిపెద్ద మానవతా ఉద్యమంగా రూపుదిద్దు కుందని పేర్కొన్నారు. తొలి నోబుల్ శాంతి బహుమతి గ్రహీత హెన్రీ డునాంట్ అని, ఆయన 1901 లో నోబుల్ శాంతి బహుమతి పొందారని వివరించారు. గత 25 సంవత్సరాలనుండి కావలి రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు రాష్ట్ర జాతీయ స్థాయిలలో గుర్తింపు పొందాయని, ఇటీవల కావలికి విచ్చేసిన ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ బృందం కావలి రెడ్ క్రాస్ కార్యక్రమాలను ప్రశంసించిందని అన్నారు. హెన్రీ డునాంట్ చిత్రపటానికి ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, కె హరినారప రెడ్డి, కలికి సాయికుమార్ రెడ్డి, ఐ రాజశేఖర్, రెడ్ క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది నివాళులు అర్పించారు.



# దీపావళి దీవెనలతో జరుపుకోండి

**అగ్ని ప్రమాదాల జరగుండా జాగ్రత్త వహించండి:అర్బన్ సీఐ జయ నాయక్**

**రాయదుర్గం అక్టోబర్ 30 సూర్య న్యూస్** పట్టణం గ్రామీణ ప్రాంతాల్లో హిందూ సంప్రదాయ సంస్కృతలతో పాటు ఆచారంగా ప్రత్యేక జరుపుకుంటున్న దివాళి పండుగను జరుపుకోవాలని రాయదుర్గం అర్బన్ సిఐ జయ నాయక్ పిలుపునిచ్చారు. దీంతోపాటు దీపావళి అంటే టపాసులు పేర్చి, సంతోష ఆహ్లాదకర చేయడం అలవాయితి ఇందులో భాగంగా ప్రజలు అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త వహించాలన్నారు. టపాసుల విక్రయదారులు, ప్రజలు ప్రభుత్వ నిబంధనలకు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించినా, నిషేధిత రసాయనాలతో తయారైన టపాసులు విక్రయించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమంగా టపాసుల తయారీ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు. చేశామన్నారు. బాణసంచా వంటి పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచకూడదని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత ప్రమాణాల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకొని విక్రయించాలన్నారు. టపాసుల షాపుల వద్ద నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలని టపాసుల విక్రయ దారులకు ఆదేశించారు. ప్రభుత్వం వారు జారీ చేసిన నిబంధనలు ఉల్లంఘన జరిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు దీపావళి సందర్భంగా బాణసంచా కొనుగోలుదారులు, అమ్మకం దారులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. బాణాసంచా విక్రయించే దూకణదారుల నియమ నిబంధనలను తప్పని సరి అన్నారు.



### గంధంపల్లి లో సొసైటీ ఎరువుల విక్రయ కేంద్రం

# ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**మహబూబాబాద్ అక్టోబర్ 30 సూర్య న్యూస్:-** బయ్యారం సోసైటీ పరిధిలో గల గంధంపల్లి పంచాయతీలో సోసైటీ ఎరువుల విక్రయ కేంద్రం సబ్ సెంటర్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య తో కలిసి మూల మధుకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం గందంపల్లి, కొత్తపేట గ్రామానికి చెందిన రఘుపతి అనారోగ్య కారణంగా చనిపోగా వారి కుటుంబ సభ్యలను పరామర్శచిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ,సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ వారి కుటుంబానికి ప్రభుత్వ పరంగా మీ అండగా ఉంటామని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారుబోతుల రామ్మూర్తి, ఐఎన్టిసి మండల అధ్యక్షుడు బొమ్మ కంటీ రాంబాబు, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, పుల్లూరి బాలరాజు, పెనుగొండ పుల్లయ్య, ఉల్లోజు సైదులు,దారం రఘుపతి, వడ్డే ఉదయ్,బుర్ర దుర్గారావు,గుర్రం అన్నపూర్ణ,భూక్య శ్రీను,కొండ సంతు,బోడ సాయి,తిప్పారపు మదన్,రాజు,గణేషు, తదితరులు పాల్గొన్నారు





### టపాసులు అమ్ముకునేందుకు

# 20 దుకాణాలకు పర్మిషన్

**పెడన అక్టోబర్ 30 సూర్య న్యూస్:** పట్టణంలో దీపావళి టపాసులు అమ్ముకునేందుకు 20 దుకాణాలకు పరిమిషన్ ఇచ్చినట్టుగా ఇన్చార్జ్ ఎమ్మార్వో కే అనిల్ కుమార్, ఎస్ఐ జి సత్యనారాయణ తెలిపారు. దీపావళి మందు గుండు సామాగ్రి అమ్ముకునే చోట నీళ్లు ఇసుక ఏర్పాటు చేయాలని మంగళవారం జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎస్పి గంగాధర రావు ట పాసులు అమ్మే స్థలాన్ని పరిశీలించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉన్నతాధికారులు చూసిన ప్రతి షాప్ ముందు నీళ్ల డబ్బాలో ఇసుక ఏర్పాటు చేసుకున్నారు. ఈ టపాసులు అమ్ముకునేందుకు 20 మంది పరిమిషన్ పెట్టుకోగా 20 మందికి ఇచ్చినట్లు తెలిపారు. షాపులు పెట్టగానే చిరుజల్లు రావడంతో దుకాణ యజమానులు ఆందోళన కు లోనయ్యారు. తెచ్చిన సరుకు అవుతుందా లేదా అని వర్షం వస్తే సర్కు మొత్తం అవుతుందా లేదా అన్న భయానికి గురయ్యారు. బుధవారం మధ్యాహ్నానికి షాపులను పెట్టగా అప్పటికే వినియోగదారుకు మందు సామాగ్రి కొనుక్కునేందుకు త్వరలో వచ్చారు. వచ్చిన వారందరికీ దీపావళి శుభాకాంక్షలు అని తెలియజేస్తున్నారు.




### మహిళలపై అత్యాచారాలు అత్యాచారాలకు...

# నిరసనగా ఐఎఫ్టియు ఆందోళన

**గుంతకల్లు అక్టోబర్ 30 సూర్య న్యూస్ :** మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు కారణమవుతున్న నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు ) ఆధ్వర్యంలో జాతీయ కమిటీ పిలుపుమేరకు గుంతకల్లు పట్టణంలో పొట్టి శ్రీరాములు సర్కిల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలు,మైనర్ బాలికల మీద లైంగిక వేధింపులు, అత్యాచారాలు ,హత్యలు , దౌర్జన్యాలు దాడులు ప్రతిరోజు జరుగుతున్నాయి. వీటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందాయి. కలకత్తాలో జూనియర్ డాక్టర్ గా తాను పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలోనే గ్యాంగ్ రేప్ కు గురై అత్యంత అమానుషంగా హత్య గావింపబడిందన్నారు. ఉత్తరప్రదేశ్ అయోధ్య జిల్లాలో పారిశుద్ధ్య కార్మికుల మీద అత్యాచారం, కేరళలో పనిచేసే ప్రదేశాల్లో మహిళల మీద అత్యాచారాలు జరిగాయి. ముఖ్యం గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు నెలల కాలంలో పదుల సంఖ్యలో మహిళల మీద అత్యాచారులు,హత్యలు దాడులు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయి. వీటిని కఠినంగా అరికడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపిన అత్యాచారాలు మాత్రం మహిళల మీద ఆగడం లేదు. బద్వేల్ లో మహిళా విద్యార్థి మీద అత్యాచారం చేసి పెట్రోలు పోసి తగలబెట్టి




హత్య చేయడం, చిలమత్తూరు మండలంలో అత్తా కోడలు మీద గ్యాంగ్ రేప్ చేయడం , శ్రీకాకుళం జిల్లా పలాస లో అక్క చెల్లెల మీద అత్యాచారం, ముచ్చుమరిలో ఆరు సంవత్సరాల పాప తప్పిపోయిన ఇప్పటివరకు కనబడకపోవడం, సత్యవేడు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వారి పార్టీ మహిళా కార్యకర్త మీద అత్యాచారానికి పాల్పడడం, ఎన్టీఆర్ జిల్లా తిరువూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కొలిపూడి శ్రీనివాస్, డ్వాక్రా సంఘం మహిళ మీద లైంగిక వేధింపులకు పాల్పడడం, తెనాలిలో మహిళ నర్సు మీద తెలుగుదేశం పార్టీ కార్యకర్త అత్యాచారం చేసి హత్య చేయడం. పిఠాపురం ,పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళల మీద అత్యాచారాలు చేయడం జరిగినది. రాష్ట్రంలో గంజాయి, మద్యం మత్తులో, సెల్ ఫోన్లలో వస్తున్న విచ్చలవిడి బ్లూ లు ఫిలుముల మహిళల నగ్న, వీడియోలు , సినిమాలలో సెన్సార్ లేకుండానే మహిళల అర్ధనగ్న దృశ్యాలు పాశ్చాత్తా విష సంస్కృతి వలన వీటిని అరికట్టడంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఐదు నెలల పరిపాలన పూర్తి వైఫల్యం చెందినారు . డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సుగాలి ప్రీతి అత్యాచారం కేసు ను తాను అధికారంలోకి వస్తానే నిందితులను కఠినంగా శిక్షిస్తాను అని ప్రకటించి ఆ విషయం మీద మాట్లాడకపోవడం. రాష్ట్రంలో 32 వేలమంది మహిళలు మిస్సింగ్ అయినారని రాష్ట్రవ్యాప్తంగా గొంతు చించుకొని ఊగిపోయి మాట్లాడిన పవన్ కళ్యాణ్ అధికారంలోకి వస్తానే వీటిపై ఏం మాట్లాడకుండా ఉండడం పవన్ కళ్యాణ్ యొక్క అధికార దాహానికి నిదర్శనం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు హత్యలు,లైంగిక వేధింపులు , దౌర్జన్యాలు దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి, రాష్ట్రంలో గంజాయి , విచ్చలవిడి మద్యం, అశ్లీల వీడియో యాప్ లను బందు చేసే విధంగా ప్రభుత్వ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, సురేష్ , ఐఎఫ్టియు పట్టణ అధ్యక్షుడు హనుమంతు ,కమిటీ సభ్యులు జిలాన్, భాష, రాందాస్,నారాయణ, గోపి, రంగానాయక్ పి ఓ డబ్ల్యు పట్టణ కార్యదర్శి మాబూని , తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోండి: సిపిఎం

**రాయదుర్గం అక్టోబర్ 30 సూర్య న్యూస్** పట్టణంలోని తాసిల్దార్ కార్యక్రమంలోని సిపిఎం ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్ర




వ్యాప్తంగా వివిధ పంటలు సాగుచేసిన రైతంగం పూర్తిగా నష్టపోవడం జరిగిందని అన్నారు. ఈ రైతన్నలు ఆదుకునేందుకు రాయదుర్గం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతున్నామన్నారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయంలోని పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా. ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో మన జిల్లా లోని 31 మండలాలకు గాను 7 మండలాల ను మాత్రమే కరువు మండలాలు గా ప్రకటించడానికి సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు, 24 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించి ఆయా మండలాలలో పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా అదనపు పని దినాలు కలిపించాలని సిపిఎం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఖరీఫ్ లో సకాలంలో వర్షాలు రాక జిల్లాలోని 3 లక్షల ఎకరాలు బీడుగా పెట్టారని. సాగు చేసిన పంటలు వేరుశనగ, పత్తి, కంది, ఆముదం ఇతర పంటలు జూలై, సెప్టెంబర్ నెలలలో వర్షాలు రాకపోవడంతో పూర్తిగా దెబ్బ తిన్నాయని తెలిపారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం స్పందించి జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలు గా ప్రకటించి, నష్టపరిహారం వెంటనే విడుదల చేసి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ ద్వారా అదనపు పని దినాలు కల్పించి 600 రూపాయలకు తక్కువ కాకుండా వేతనం అమలయ్యేటట్టు చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నాగరాజు, ప్రాంతీయ కమిటీ సభ్యులు తిమ్మరాజు, మధు, అంజి, శివ, మారిన, హనుమంతు, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



### రైతు సేవ కేంద్రం నందు

# పొలం పిలుస్తుంది

**రాయదుర్గం అక్టోబర్ 30 సూర్య న్యూస్** మండలంలోని బొందనకల్ రైతు సేవ కేంద్రం నందు పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎల్ లక్ష్మానాయక్ సహాయ వ్యవసాయ సంచాలకులు. హాజరు అయ్యారు ఈ కార్యక్రమంలో ఏడీఏ మాట్లాడుతూ. రైతులను సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించాలని కోరారు. రసాయని చెరువుల వినియోగంలో తగ్గించాలని మరియు విచక్షణారహితంగా క్రిమిసంహారక మందులు వాడకాలను తగ్గించి తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడి సాధించాలని తెలియజేశారు మరియు వ్యవసాయంతో పాటు పాడి ని కూడా ప్రోత్సహించాలని తెలియజేశారు. అదేవిధంగా కంది పంటను పరిశీలించి కంది పంట పూత దశలో ఉన్నందున మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉన్నందున పురుగు ఉధృతిని పట్టి రైతులు వేప నూనె ఫినాల్ ఫాస్ క్లోరోపైరీఫాస్ బెంజోయేట్ మొదలగు మందులను ఉపయోగించి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా రైతులకు ఎంతో విలువైన సమాచారాన్ని అందించడం కొరకు వ్యవసాయ శాఖ వారు పాడిపంటల పుస్తకాన్ని ప్రచురించడం జరుగుతుందని ఇందుకుగాను ఉత్సాహం ఉన్న రైతులు సంవత్సరమునకు 300 రూపాయలు చందాలు చెల్లించి సంవత్సరం పొడవున పాడిపంటల పుస్తకాన్ని పొందాలని తెలియజేశారు మరిన్ని వివరాల కొరకు మండల వ్యవసాయ అధికారిని మరియు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమం నకు మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు గ్రామ రైతులు జయరాం నాయక్ మొదలగు రైతులు పాల్గొన్నారు.







## టపాసుల దుకాణాలను పరిశీలించిన సీఐ బోయ శేఖర్


**గోరంట్ల అక్టోబర్ 30 సూర్య న్యూస్ :** పట్టణంలోని ఏస్ ఏ పి ఎస్ జూనియర్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను బుధవారం సీఐ బోయ శేఖర్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి దుకాణాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి దుకాణదారుడు తప్పకుండా ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. అలాగే ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంతంగా టపాసులు దుకాణాలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏస్ ఐ బాబు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# శివాజీ.ముదిరాజ్,ఆధ్వర్యంలో ఘనంగా టిడిపి సభ్యత్వాలు

## 42వ డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నాగుల్ మీరా

**విజయవాడ అక్టోబర్ 30 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చద్రబాబునాయుడి.ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్. సూచలమెరకు పశ్చిమ నియోజకవర్గ 42వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా ముఖ్య అతిథులుగా పాల్గొని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగుల్ మీరా మాట్లాడుతూ 1983లో పేదల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి లక్షలాది కార్యకర్తలను సభ్యులుగా కలిగిన అతిపెద్ద పార్టీ తెలుగుదేశం పార్టీ అని గత 41 సంవత్సరాలుగా ప్రతి కుటుంబానికి అనేక విధాలుగా ఆదుకుంటూ రక్షణ కల్పిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని నేటితరం యువత ఎంతో స్ఫూర్తిగా అన్ని నియోజకవర్గాల్లో యువత మహిళలు ఉద్యోగులు చేతివృత్తుదారులు తెలుగుదేశం పార్టీ నందు ఉత్సాహకులుగా సభ్యత్వాలుపొందుతున్నారని నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2040 కి భావితరాలకు వారి



వేస్తున్న బాటనుఅనుసరిస్తున్నారని ఇది ముమ్మాటికి పేద బడుగు బలహీన వర్గాలకు అణగారిన వర్గాలకు అండగా ఉండే ప్రభుత్వమే ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ మాట్లాడుతూ నేడు ప్రభుత్వం ప్రవేశపడుతున్న సూపర్ సిక్స్ పథకాలనైతేనేమి, అనేక సంక్షేమ పథకాలు అయితేనేమి పేదలకు ఈ ప్రభుత్వం పైన పూర్తి నమ్మకం విశ్వాసం కలిగి ఉన్నారని అంతే నమ్మకంతో ఘనమైన విజయాన్ని తెలుగుదేశం పార్టీకి అధికారాన్ని కట్టబెట్టి నారా చంద్రబాబు నాయుడుని 4వ సారి ముఖ్యమంత్రిగా ఎన్నుకొన్నారని అదే నమ్మకంతో కోట్లాది ప్రజాబలం కలిగిన పార్టీ నేడు అన్ని నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు జరుగుతుందని ప్రతి పేద కుటుంబానికి, ప్రతి ఒక్కరికి 100 రూపాయలు సభ్యత్వం చెల్లించి ఐదు లక్షల మేరకు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సదుపాయాన్నితెలుగుదేశం పార్టీ ద్వారా వారు పొందగలుగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రజక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ముదిగొండ శివ, డివిజన్ అధ్యక్షులు పోనుగుపాటి చిన్న సుబ్బయ్య, నాగోతి రామారావు, కొప్పుల గంగాధర్ రెడ్డి యూనిట్ ఇన్చార్జులు ఇరపాని హనుమంతరావు, కోడిబోయిన స్రవంతి, రెహమాన్ అన్ని బూత్ ల కన్వీనర్లు కేసనరమేష్ గౌడ్, బరిగొర్ల వెంకట్రావు, కందుల సుబ్రహ్మణ్యం, రామినేని శివ, మాతంగి రాజు, నట్టే దివాకర్,ఉంగరాలసత్యనారాయణ, పోతల శీను, అంకం ప్రకాష్, యడవల్లి సంధ్యా అలి, జైనుద్దీన్ అన్ని బూతు ఇన్చార్జీలు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలో పివిటిజి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**మాజీ మంత్రి కి వినతి చర్యలు తీసుకుంటాం:**

**మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు అక్టోబర్ 30సూర్య న్యూస్:** పాడేరు మెడికల్ కాలేజీలో పివిటిజి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పి వి టి జి నిరుద్యోగులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాడేరులో తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందేశారు. ఈ సందర్భంగా పివిటిజి యువకులు మాజీ మంత్రి తో మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డు మరియు శానిటేషన్ ఉద్యోగాలు అన్ని స్థానిక గిరిజన పివిటిజి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడాలని, ప్రస్తుతం సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్న వారిలో ఒక్కరు కూడా పి వి టి జి లకు ఉద్యోగం కల్పించలేదని, కాబట్టి స్థానిక పివిటిసి గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరగా మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ స్పందిస్తూ నోటిఫికేషన్ లేకుండానే దొడ్డి దారిన ఉద్యోగాలు ఇస్తున్నారని . పాడేరు మెడికల్ కాలేజీ మరియు ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి ఏ ఉద్యోగం అయినా భర్తీ చేస్తుందని, గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన తప్పులు కూటమి ప్రభుత్వం చెయబోధని నోటిఫికేషన్ లేకుండా ఇష్టారాజ్యంగా కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ లు ఇష్టమొచ్చినట్టు వ్యవరిస్తే వారికి బ్లాక్ లిస్ట్ లో పెట్టేవిధంగా ప్రభుత్వాన్ని కోరుతానాని ,గిరిజన ప్రాంతం లో వేలాది మంది అర్హత కలిగిన నిరుద్యోగులు ఉన్నారని , ప్రతి పోస్టు నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసే విధం గా చర్యలు తీసుకొని కేటగిరివారిగా తమకు అవకాశం వచ్చేటట్లు చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పివిటీజి నాయకులు వంతల బాలకృష్ణ బాబురావు అభిరామ్ బన్నీ తోపాటు సాగర సుబ్బారావు బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు శోభకోట సర్పంచ్ పలాస శశిభూషణ్ నాయుడు దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



## బాణాసంచా పేల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి

**మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై పి ఆదిలక్ష్మి**


**దుత్తలూరు అక్టోబర్ 30 సూర్య న్యూస్** దీపావళి సందర్భంగా దుత్తలూరు మండల ఎస్సై పి ఆదిలక్ష్మి బుధవారం పోలీస్ స్టేషన్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, మండలంలోని ప్రజలు బాణాసంచా పేల్చేటప్పుడు జాగ్రత్త గా, ఉండాలని పలు సూచనలు సలహాలు తెలియజేశారు. అలాగే బాణాసంచా పేల్చే సమయంలో కాటన్ దుస్తులు ధరించాలని అన్నారు . అలాగే టపాసులు కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పిల్లలు బాణాసంచా పేల్చాలని, చిన్నపిల్లల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని అన్నారు. అదేవిధంగా బాణాసంచా పేల్చేటప్పుడు ఒక బకెట్ నీరు మరియు ఇసుకను అందుబాటులో ఉంచుకోవలని అన్నారు. బాణాసంచా తో ప్రమాదకరమైన ప్రయోగాలు చేయొద్దని అన్నారు. టపాకాయలు పేల్చే సమయంలో మీ ముఖాన్ని దూరంగా ఉంచుకోవాలని, విఫలమైన బాణాసంచాను మళ్ళీ వెలిగించే ప్రయత్నం చేయొద్దన్నారు. బాణాసంచా వెలిగించిన తరువాత ఎక్కడ పడితే అక్కడ వేయకూడదన్నారు. బాణాసంచా అమ్మే దుకాణాలు వారు లైసెన్స్ లు కలిగి ఉండాలని, లేని యెడల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇందులో భాగంగా మండలం లో ఎక్కడైనా ప్రమాదం సంభవిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి మండల అధికారులకి సమాచారం ఇవ్వాలని కోరారు.



## జిల్లా ప్రజల జీవితాలు వెలుగులమయం కావాలి

**జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, పిఓ వి అభిషేక్**





**పాడేరు అక్టోబర్ 30సూర్య న్యూస్:** జిల్లా ప్రజల జీవితాలు వెలుగుల మయం కావాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, ఐ టి డి ఏ పి ఓ వి అభిషేక్ ఆకాంక్షించారు. గురువారం దీపావళి పండగ పురస్కరించుకొని జిల్లా ప్రజలకు కలెక్టర్ ,పి ఓ సంయుక్తంగా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దీపావళి పండుగ జరుపుకుంటామని, ప్రజలందరూ చెడును వీడి మంచి వైపు పయనించి వారి జీవితాలు వెలుగులమయం చేసుకోవాలని కలెక్టర్ , పీవో కోరారు. ప్రజలందరూ దీపావళి వేడుకలు మంచిగా జరుపుకోవాలని, భారీ శబ్దాలు వచ్చే బాంబులు, ప్రమాదకర మందుగుండు సామాను వినియోగించకుండా పర్యావరణ హితంగా దీపావళి జరుపుకోవాలని సూచిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్త కరెంటు స్తంభాన్ని ఏర్పాటు చేయండి : ఎన్ఎఫ్ఐడబ్ల్యూ

**రాయదుర్గం అక్టోబర్ 30 సూర్య న్యూస్** రాయదుర్గం పట్టణంలో 3 వ వార్డులో కరెంటు స్తంభం కూలిపోయే పరిస్థితుల్లో ఉందని అన్నారు. బుధవారం ఎన్ ఎఫ్ డబ్ల్యూ మహిళ మాట్లాడుతూ. 3వ వార్డుకు సంబంధించిన జీ 1/8 అను విద్యుత్ స్తంభం ఏ పరిస్థితుల్లో ఏం జరుగు తుందో తెలియద న్నాడు. ఏమాత్రం పట్టించుకోలేని విద్యుత్ శాఖ, పలుమార్లు ఈ పరిస్థితి గురించి తెలియజేసిన ఏమాత్రం స్పందన లేకుండా విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు స్థానిక వార్డు ప్రజలను పిల్లలను వృద్ధులను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ప్రమాదాలు జరగకముందే విద్యుత్ స్తంభాన్ని ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. భారీ ఎత్తున విద్యుత్ శాఖ ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు. అంతేకాకుండా ఆ విద్యుత్ స్తంభం క్రింద వృద్ధులు పిల్లలు ప్రజలు నడక సాగిస్తుంటారు. అలాంటి సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ స్తంభం కూలిపోతే ఎంతో మంది ప్రాణాలు పోతాయని అన్నారు. దయచేసి అధికారులు దీనిపై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని స్థానికులు కోరుతున్నారు అన్నారు ఈ సమస్య పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని మహిళా సమైక్యగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకురాలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# అసలు పేరు విద్యావతి ప్రవర్తన అవినీతి..!

**పిల్లలకు పెట్టాల్సిన పౌష్టికాహారం మాయం..!...కొన్ని సంవత్సరాలుగా -ప్రొద్దుటూరు వసంతపేట హైస్కూల్లో జరుగుతున్న తంతు**

**పట్టించుకోని అధికారులు -బాధ్యురాలైన విద్యావతి రిటైర్మెంట్ అవుతున్నారు..ఇంతకీ ఈ అవినీతికి అసలు కారణం**

**వెంకటపతి అని ఒక ఉపాధ్యాయుడు హెడ్ మిసెస్ మరియు వంట చేసే ఏజెంట్ ముగ్గురి కలయికలు**

**ప్రొద్దుటూరు అక్టోబర్ 30 సూర్య న్యూస్** ప్రతిరోజుకు ప్రభుత్వ పద్దులో వేలల్లో చూపిస్తూ పిల్లల కడుపు కొడుతున్న అవినీతి



ఆశ్రయంగా ఒక ఉన్నత పాఠశాల మారడం బాధాకరం. ప్రొద్దుటూరు వసంతపేటలో ఉన్న హైస్కూల్లో 486 మంది పిల్లలు చదువుకుంటున్నారు. వారికి వారానికి రెండు సార్లు మధ్యాహ్న భోజనంలో ఉడకపెట్టిన కోడిగుడ్లు ఇవ్వాలి. అలాగే ప్రతిరోజు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి. ఇది ప్రభుత్వ పథకం. రోస్టర్లు 486 మంది విద్యార్థులు భోజనం చేస్తున్నట్లు ఉన్నా వాస్తవానికి అక్కడ 130 మంది మాత్రమే భోజనం పెడుతున్నారు. మిగతా పిల్లలందరూ మధ్యాహ్నం పూట ఇళ్లకు వెళ్లి భోజనం చేస్తున్నారు. కానీ 486 మంది పిల్లలు భోజనం చేస్తున్నట్లు రికార్డుల్లో చూపించి ఆ సొమ్మును వెంకటపతి అని ఉపాధ్యాయుడు, హెడ్ మిసెస్ విద్యావతి, వంట ఏజెంట్ పంచుకున్నట్లు సమాచారం. అత్యంత విశ్వాసనీయ సమాచారం మేరకు కొంతమంది పాత్రికేయులు హెచ్ఎం ని ప్రశ్నించంగా నన్ను ఎవరు ఏమి చేసుకోలేరు నీ ఇష్టం వచ్చిన రాసుకోండి. రికార్డ్ ప్రకారంగా నేను ఎంతమందికి పెడుతున్నాను అని రికార్డు ఉంది. ఆర్ జె డి తో సహా ఎవ్వరు కూడా నన్ను ఏమి చేసుకోలేరు అని దర్జాగా సమాధానం ఇచ్చారు. అనేకమంది ఉపాధ్యాయులు, విద్యార్థులు రాతపూర్వకమైనటువంటి ఫిర్యాదును ఇచ్చారు.



కానీ విద్యావతి మేడం మాత్రం నేను రిటైర్ కాబోతున్నాను. నన్ను ఎవరు ఏమి చేసుకోలేరు అని చెప్తున్నారు. ఒక్క పాఠశాలలో ఒక్కరోజుకు 300 మందికి పైగా పిల్లలకు అయ్యే భోజనం ఖర్చు ప్రభుత్వం భరిస్తున్నప్పుడు 486 మందిని రోస్టర్లు చూపిస్తూ 130 మందికి మాత్రమే భోజనం పెట్టడంలో ఉన్న అవినీతి,అక్కడికి పోవాల్సినటువంటి బియ్యము, ఉప్పు, కందిబే డలు,కోడిగుడ్లు ఇవన్నీ ఎక్కడికి పోతున్నా యి. సమాధానం చెప్పేవాళ్ళు లేరు. ఆర్ జె డి ఉన్న జిల్లాలో ఒక ప్రధానమైనటువంటి పట్టణం అయినటువంటి ప్రొద్దుటూరు పట్టణంలో జరుగుతున్నది ఈ అవినీతి కార్యక్ర మం. అక్కడ డిప్యూటీ డిఇఓ కార్యాలయం ఉంది. కనీసం విచారణ కూడా చేయకుండావీళ్లు ఏ ఉద్యోగం చేస్తున్నారు అనేది పిల్లల తల్లిదండ్రుల దగ్గర నుంచి వస్తున్న ప్రశ్న. భోజనం బాగుంటే పిల్లలు అక్కడే తింటారు. భోజనం బాగా లేకపోవడం వల్లనే కేవలం 130 మంది విద్యార్థులు మాత్రమే అక్కడ భోజనం చేస్తున్నారు. మిగతా వాళ్ళంతా ఇళ్లకు వెళ్లి తింటున్నారు కానీ ప్రభుత్వం పద్దుల్లో మాత్రం 486 మందికి భోజనం పెడుతున్నట్లు 486 మందికి వారానికి రెండుసార్లు ఉడకపెట్టిన కోడిగుడ్లు ఇస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయి.



ఇప్పుడైనా అధికారులు విచారణ చేసి పిల్లల కడుపు కొట్టి, ఇలాంటి అవినీతి విద్యావతి లాంటి హెడ్ మిసెస్ పైన వంట ఏజెంట్ తో బంధువైన వెంకటపతి ఆ నే ఉపాధ్యాయుడిపైన విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలా ఒక పాఠశాలలోని వారానికి 300 మంది పిల్లల పేర్లు ప్రకటిస్తూ అక్రమంగా సంపాదించుకుంటున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజానికి అత్యంత ప్రతిభావంతులుగా.. భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఇలాంటి అవినీతి విద్యావతి లాంటి వాళ్లపై చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వం అందించే పౌష్టికాహారానికి కనీస విలువ కూడా పోతుంది. ఆమె రిటైర్ కావచ్చు కానీ ఆమె చేసిన అవినీతి రిటైర్ కాదు కదా... వెంకటపతి, వంట ఏజెంటు పై అందుకు పూర్తిస్థాయి బాధ్యురాలు అయినటువంటి విద్యావతి మేడం పై ఆర్జెడి విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై ఆర్ జె డి ని వివరణ కోసం ఫోన్ ద్వారా ఆయన ఫోన్ ఎత్తలేదు కనీసం వార్తలు చదివిన విచారణ చేస్తారేమో చూడాలి.

## జాతీయ ఐక్యతా దినోత్సవం

**రాయదుర్గం అక్టోబర్ 30 సూర్య న్యూస్** మండలం లోని 74 ఉడేగోళం గ్రామంలో ఉన్న కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ .సి .సి , ఎన్.ఎస్.ఎఫ్ మరియు రాజనీతి



శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. రఘురామమూర్తి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవం గా 2014 సంవత్సరం నుంచి జరుపుకుంటున్నామని తెలిపారు భారతదేశాన్ని అఖండ భారతదేశాన్ని చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర ఎంతో శ్లాఘనీయమని, భారతదేశానికి స్వతంత్ర్యం వచ్చిన తరువాత స్వతంత్ర్య సంస్థానాలగా వ్యవహరిస్తున్న వాటిని స్వతంత్ర్య భారతదేశంలో కలిపి భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడంలో మహోన్నతమైన పాత్ర నిర్వర్తించాడని అందుకే అతనికి ఘనమైన నివాళులర్పిస్తూ ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామన్నారు. భారతీయులందరూ ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తించి మనం ఇందాక కుల మత భేదాలకు అతీతంగా ఐక్యతతో దీపావళి సందర్భంగా మన సంస్కృతిని ప్రతిబింబిస్తూ దుస్తులు ధరించి దీపాల రంగవల్లులతో చక్కగా అలంకరించి భారతీయ సంస్కృతిని చాటామని ఇందుకు కళాశాల అధ్యాపకులను , విద్యార్థినివిద్యార్థులను అభినంది స్తున్నానన్నారు. మనం ఎక్కడున్నా మన సంస్కృతిని మరవరాదని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విద్యార్థినులు, విద్యార్థులు అధ్యాపకులు దుస్తులు ధరించి రావడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వస్త్రధారణకు, రంగవల్లులకు సంబంధించి పోటీలు నిర్వహించారు మన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్. ప్రిన్సిపాల్ డా శ్రీనివాసులు అధ్యాపకులు డా లక్ష్మీనారాయణ, బాబు గురుమూర్తి పాలరాజు పరీషా, దేవదాస్ మల్లికార్జున, గోవర్ధన్ , రఘు లీలావతి ,నాగమణి ఎన్సిసి సీ.టి.ఓ జక్కల కిరణ్ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి నారాయణ కోదండరాములు , దొడ్డ నా గొప్ప, ఎన్ సి. సి క్యాడెట్లు,ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## సామాన్యులకు అందుబాటులో లేని దీపావళి మందుగుండు సామాగ్రి

**పండుగ సందర్బంగా అటు దీపావళి సామాన్లు ఇటు నిత్యావసర సరుకులకు రెక్కలు**

**మామూళ్ల మత్తులో అధికారులు..!**

**పాడేరు అక్టోబర్ 30 సూర్య న్యూస్:** పండుగ సందర్భంగా ఆహ్లాదకరంగా కుటుంబంతో గడపాలని ప్రజలు ఎన్నో ఆశలతో పండుగ సరుకులు కొందామంటే దీపావళి సామాన్లతో పాటు నిత్యవసర వస్తువుల అధిక ధరలు ప్రజలను అయోమయ పరిస్థితికి గురి చేస్తున్నాయి. దీపావళిపండుగ ఆనందంగా జరుపుకోవా లంటే సామాన్య ప్రజలు అప్పులు చెయాలిసిన పరిస్థితినెలకొంది. దీపావళి సమగ్ర ధరలను అదుపు చేయాల్సిన అధికారులు మిన్న కుండిపోవడం, పాటించుకోకపోవడం వల్లనా వ్యాపారస్తులు చెలరేగిపోయి మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా వారి వ్యాపారాలను సామాన్య ప్రజలకు అందుబాటు లేకుండా దర్జాగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. మా వ్యాపారం కోసం పంచాయతీ కి రూ 4000,అగ్ని మాపక కేంద్రానికి రూ 6000,ఎం ఆర్ ఓ ఆఫిస్ రూ 5000,సబ్ కలెక్టర్ ఆఫిస్ రూ 5000 చలన రూ 600,పోలీస్ స్టేషన్ రూ 7000,జి ఎస్ టి రూ 3500,టెంట్ రూ 5000 చొప్పున ఇచ్చామని అందుకే అధిక ధరలు అమ్ముతున్నామని వ్యాపారస్తులు చెబుతూ సామాన్యుల జేబులను కొల్లగొడుతున్నారు. దీనివలన సామాన్య ప్రజలుపండగలు చేసుకోవాలంటేభయభ్రాంతులకు గురి అయ్యే పరిస్థితి నేడు నెలకొని ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. అదుపు చేయాల్సిన అధికారులు మామూలు తీసుకొని వ్యాపారస్తులకు కొమ్ముకాస్తూ చూసి చూడనట్లుగా వ్యవహరించడం చాలా విడ్డూరంగా ఉందనిప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా విక్రయాలు జరపాలని వ్యాపారస్తులకు హెచ్చరికలు జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆ విధంగా అధికారులు చొరవ తీసుకుంటారో లేదో వేచి చూద్దాం.



## సభ్యత నమోదు కార్యక్రమం

**కొడవలూరు అక్టోబర్ 30 సూర్య న్యూస్ :** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం బసాయిపాలెం గ్రామంలో సభ్యత నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు బసాయిపాలెంలో సభ్యత కార్యక్రమం మొదలుపెట్టాము యువ నాయకుడు లోకేష్ వంద రూపాయలు సభ్యత చేసి రెండు లక్షల ఇన్సూరెన్స్ పెట్టాడని దాన్ని పెట్టారని కార్యకర్తకు భరోసా ఉండాలని దీన్ని చేపట్టారని అన్నారు ఈ సభ్యతను అందరం కలిసి విజయవంతం చేయాలనికొన్ని సభ్యతాలైన చేయాలని చెప్పారు. అందరూ కలిసిమెలిసి ఒక కుటుంబ సభ్యులు లాగా మెలగాలని పార్టీని ఇంకా ముందుకు తీసుకొని వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ వెండేటి రజిని, శేఖర్ రెడ్డి,సతీష్ రెడ్డి, జొన్న శివకుమార్, అరకంబాక కృష్ణ,భూలోకం విజయకుమార్, నాయకులు పాల్గొన్నారు.



# ఒకేషనల్ ఎడ్యుకేషన్ పై విద్యార్థులకు అవగాహన

**ఇండస్ట్రియల్ విజిట్ చేసిన నందవరం జిల్లా పరిషత్ విద్యార్థులు**

**నందవరం అక్టోబర్ 30 సూర్య న్యూస్** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కాలేజి లోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మరియు ల్యాబ్స్ సందర్శించడం జరిగిందని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపధ్యాయులు శివరామ్ తెలిపారు. ఈ సందర్బంగా ఎర్రకోట గ్రామంలో ఇంజనీరింగ్ కళాశాలనందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మరియు వివిధ రకాల ప్రాజెక్ట్స్ ని నిశితంగా పరిశీలించడం జరిగిందని, ఇందులో విద్యార్థులు సాంకేతికత మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద చాలా విషయాలను నేర్చుకోవడం జరిగింది. టెక్నాలజీ యొక్క రూపాంతరం దాని విశేషాలు కూలంకషంగా విద్యార్థులకు వివరించడం జరిగింది అన్నారు. ఈ కార్యమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు మరియు వృత్తి విద్య ఉపాధ్యాయులైన విశ్వనాథ్ ,శివకృష్ణ యాదవ్ మరియు సీనియర్ ఉపాధ్యాయులు శేఖరప్ప, కాలేజి ప్రిన్సిపాల్ గా కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ వీరేష్ స్వామి నరసింహారెడ్డి అందరి సహాయ సహకారాలతో పూర్తి చేయడం జరిగిందని అన్నారు.






## విద్యుత్ ట్రూ అప్ చార్జీల భారాన్ని
# వెంటనే ఉపసంహరించాలి

**పాడేరు అక్టోబర్ 30సూర్య న్యూస్:** ఎఫ్‌పిపిసిఎ చార్జీల పేరిట ప్రజలపై రూ. 6,072 కోట్ల భారాన్ని విధిస్తూ ఎపి విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ నేడిచ్చిన ఉత్తర్వును వెంటనే




ఉపసంహరించాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందని అప్పలనర్స అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే ధరల పెరుగుదల, మరోవైపున ఉపాధి సన్నగిల్లి ఆదాయాలు తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ఇలా విద్యుత్ భారం మోపడం అమానుషమని ఏనాడో వాడిన కరెంటుకు ఏళ్లు గడిచిపోయాక అదనంగా చార్జీలు చెల్లించాలన్న ఈ ఎఫ్‌పిపిసిఎ (ట్రూఅప్) విధానంమోసపూరితమైనదని ప్రపంచ బ్యాంకు ఆదేశిత విద్యుత్ సంస్కరణల్లోనిదుర్మార్గమైన షరతుల్లో ఇది ముఖ్యమైనదని. 2022-23లో వాడిన కరెంటుకు ఈ నవంబర్ నెలనుండి 2026 జనవరి వరకు కొన్ని నెలల్లో యూనిట్‌కు దాదాపు 83 పైసల వరకూఅదనంగా చెల్లించాలని తాజా ఉత్తర్వులని. ఇది విద్యుత్ వినియోగదార్లందరికీ కష్టమే , నిరుపేదలకు పెను భారం కూడా అవుతుందని ఉదాహరణకు నెలకు 30 యూనిట్లకన్నా తక్కువగా వాడేవారు ఇప్పుడు యూనిట్‌కు ఒక రూపాయి తొంభై పైసల చొప్పున చెల్లిస్తుండగా ఇకపై రూ2.73 పైసల చొప్పున చెల్లించాలి. అంటే వారికి 44 శాతంపెరుగుదలన్నారు. అధికారానికి వస్తే 'విద్యుత్ చార్జీలు నియంత్రిస్తాం విద్యుత్ బిల్లుల భారం తగ్గిస్తాం అని ఉమ్మడి మేనిఫెస్టోలో హామీలిచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం తగ్గించడం సంగతలా ఉంచి ఇప్పుడు అమాంతం 44 శాతం పెంపుదలకుపూనుకోవడం దారుణం షార్ట్‌టర్మ్ కొనుగోళ్ళ పేరుతో గత ప్రభుత్వం అనుసరించిన తప్పుడు విధానాన్ని ఈ ప్రభుత్వం కొనసాగించడం గర్హనీయమని మాటతప్పి ప్రజలపైవేసిన ట్రూఅప్ చార్జీల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తోందని విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామనారు.

## మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు
# చీరలు లగేజ్ బ్యాగ్ పంపిణీ

**ప్రొద్దుటూరు అక్టోబర్ 30 సూర్య న్యూస్** స్థానిక పట్టణం మునిసిపల్ గాంధీ పార్క్ నందు బుధవారం సద్భావన సేవా సంఘం, మన ప్రజా సేవాసమితి ఆధ్వర్యంలో మునిసిపల్



పారిశుద్ధ కార్మికులకు చీరలు లగేజ్ బ్యాగ్ లను ముఖ్య అతిథి కమిషనర్ మల్లికార్జున చేతుల మీదుగా వారికి ఇచ్చారు. కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ మున్సిపల్ పార్కును సుందరంగా ఉంచడానికి మరియు చెత్త ప్లాస్టిక్ బాటిల్లు టీ కప్పులు ఎప్పటికప్పుడు తీసివేసి పరిశుభ్రంగా ఉంచాలని స్వచ్ఛంద సంస్థలు గుర్తించి దీపావళి పండుగ సందర్భంగా వారు ఇచ్చిన కానుకను గుర్తు చేస్తూ మన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని ఆయన పరిశుద్ధ కార్మికులకు కోరారు. ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్. సద్భావ సేవ సంఘం గౌరవ అధ్యక్షులు పుల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు అల్లా బకాష్, ఉపాధ్యక్షులు లక్ష్మిరెడ్డి. ప్రధాన కార్యదర్శి సుబ్బారావు సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, కింగ్ బాషా, నరసింహ, బీటెక్ బాషా, మహమూద్, యూసుఫ్, ఫారన్ స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణాలను తనిఖీ చేసిన సీఐ



**రాయదుర్గం అక్టోబర్ 30 సూర్య న్యూస్** పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను బుధవారం సిఐ జయానాయక్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి దుకాణాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రతి దుకాణదారుడు తప్పకుండా ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. అలాగే ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంతంగా టపాసులు దుకాణాలు నిర్వహించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ భాస్కర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ అమరులను స్మరించుకొని రక్తదానం



**ప్రొద్దుటూరు అక్టోబర్ 30 సూర్య న్యూస్** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భ ంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు రక్తదానం శిబిరం నిర్వహించారు. టూ టౌన్ సిఐ యుగంధర్ రక్తదానం చేశారు. విధులు నిర్వహణలో భాగంగా అమరులైన రక్షకభటులు వారిని స్మరించుకొని రక్తదానం చేయడం జరిగింది. పొద్దుటూరు పట్టణంలో ప్రజలకు పోలీసు వ్యవస్థ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్, భగత్ సింగ్ బ్లడ్ డొనేట్ గ్రూప్ కార్యదర్శి ఓబులేసు, ట్రాఫిక్ ఎస్ఐ భాస్కర్, డాక్టర్స్ గోపాల్, దిలీప్, రోజి నెల్సన్ ప్రసాద్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ పంపిణీ చేసిన ఈ ఎమ్ సి ఫౌండేషన్

**దుత్తలూరు అక్టోబర్ 30 సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుధవారం బుచ్చిరెడ్డిపాలెం రామచంద్రాపురం గ్రామంలో



కుట్టు మిషన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ జాషువా డానియల్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, రాగి శిరీష కుట్టుమిషన్ నేర్చుకుని వారి ఆర్థిక స్థోమత లేనందు వలన కుట్టు మిషన్ కొనుక్కోలేక, ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారి సహాయం కోరగా వెంటనే వారు స్పందించి వారి కి కుట్టు మిషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే మహిళలు ఇంటి పనులకే పరిమితం కాకుండా సొసైటీ లోని అన్ని రంగాల్లోను ముందుకు వెళ్ళాలని అన్నారు. అదేవిధంగా ఈ మిషన్ ద్వారా ఆమె బట్టలు కుట్టుకొని వాళ్ళ కుటుంబ జీవనోపాధిని పెంపొందించుకోవాలని తెలిపారు. తద్వారా వారు స్వయం ఉపాధి మరియు వారి కుటుంబాల ఆర్థిక ప్రమాణాలను మెరుగుపరచబడతాయని తెలియజేశారు.

# రోడ్డు విస్తరణ పనులను కొనసాగించాలి: సిపిఐ

### డ్రైనేజీ కాలువలు రోడ్డు ఇరువైపులా ఫుట్బాల్ పబ్లిక్ యూరిన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి

**పత్తికొండ అక్టోబర్ 30 సూర్య న్యూస్** పట్టణంలో రోడ్ కటింగ్ పనులను మొదలుపెట్టి డ్రైనేజ్ పబ్లిక్ యూరిన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని బుధవారం పత్తికొండ రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్.డి.ఓ కు సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇస్తున్న జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్.కారన్న పెద్ద ఈరన్న వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలో గత బ్రిటిష్ కాలంలో ఉన్న జనాభాకు తగ్గట్టుగా రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి సౌకర్యం కల్పించి జీవనాన్ని కొనసాగించారు. అయితే స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయింది పత్తికొండ పెరుగుతూ పట్టణంలో జనాభా ప్రజలు రోజు రోజుకి పెరుగుతూ వస్తూ ఉన్నది రోడ్లు మాత్రం బ్రిటిష్ వారి కాలంలో ఎంత వెడుల్పు ఉన్నదో అదే రోడ్ ఇప్పుడు ఉంటుంది పట్టణం పెరుగుతూ ప్రజల పెరుగుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రోడ్లు వెడల్పు డ్రైనేజీ రోడ్డుకు ఇరువైపులా ఫుట్బాత్ను ఏర్పాటు చేయాల్సిన అవసరం చాలా ఉన్నది ఇతర ప్రాంతాల్లో వసతులు కల్పించడం జరుగుతున్నది పత్తికొండలో మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉన్నది పత్తికొండలో పట్టణంలో ఉన్న స్కూల్ పిల్లలు మరియు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న స్కూలుకు పోయే పిల్లలు స్కూల్ పోవాలంటే బజార్లో వాహనాలు నిత్యం రద్దీగా ఉంటూ ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి మహిళలు వయసు మీద పడిన ముసలోళ్ళు ఏదో ఒక పని మీద రోడ్డు మీదకి రావాలంటే ప్రాణాల అరిచేతులు పెట్టుకొని నడవాల్సిన పరిస్థితి దాపరిచింది స్కూలు పోయిన పిల్లలు తిరిగి ప్రాణాలతో వస్తారో లేదని తల్లిదండ్రులు గుండె బరువుతో ఎదురుచూడా ల్సిన పరిస్థితి పత్తికొండ పట్టణంలో నిత్యం ట్రాఫిక్ జామ్ తో సతమతంతో పట్టణ ప్రజలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది పత్తికొండ పట్టణానికి ఇతర



ప్రాంతాల నుండి గ్రామాల నుండి వివిధ పనుల కోసం రోజు దాదాపు పదివేలు మంది వచ్చి పోతూ ఉంటారు. పత్తికొండ డివిజన్ కేంద్రం ఏర్పడిన తర్వాత మరింత తీవ్రంగా ఏర్పడింది పత్తికొండ పట్టణంలో మౌలిక సౌకర్యం లేక పబ్లిక్ యూరిన్ టాయిలెట్లు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. మగవారు రోడ్ సైడ్ న ఎక్కడబడితే అక్కడ యూరిన్ పోస్తు అవమానానికి గురవుతున్నారు ప్రధానంగా మహిళలు ఎక్కడ యూరనకు పోవడానికి లేకపోవడంతో వారు అలాగే బిగ్ పట్టుకుని ఉండడం ద్వారా అనారోగ్యం పాలవుతున్నారు. మరియు ప్రభుత్వ కార్యాలయం అన్ని ఒకటే చోట ఉన్న కార్యాలయాలు ఆర్డిఓ. ఎమ్మార్వో. అగ్రికల్చర్ ఏడిఏ. అగ్రికల్చర్ ఏవో. సబ్ రిజిస్టర్. సబ్ ట్రెజరీ. పోలీస్ సర్కిల్. పోలీస్ అర్బన్ కార్యాలయాలు ఒకే చోట ఉండడం ద్వారా ఆ కార్యాలలో పనిమీద రోజుకు దాదాపు రెండు వేల మంది వస్తూ ఉంటారు వీరు టాయిలెట్ యూరిన్ వస్తే బిక్క పట్టుకొని ఉంటున్నారు టాయిలెట్ యూరిన్ పోవడానికి లేక మానసిక ఆందోళన చెందుతూ ఇబ్బందులు పడుతున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంత పెద్ద ఎత్తున టెక్నాలజీ వృద్ధి చెందుతున్న కాలంలో పత్తికొండ పట్టణంలో బ్రిటిష్ నాటి కాలంలో పరిస్థితులు తప్ప కనీసం మౌలిక సదుపాయాలు యూరిన్ పోవడానికి పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరం అనేక దపాలు ప్రభుత్వ అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుపోయిన దీని మీద దృష్టి సాధించడం లేదు మనిషికి మలమూత్రాలు విషసజ్జన వస్తే తీవ్రమైన వేదన బాధ కలుగుతున్నది తక్షణమే స్పందించి పత్తికొండకు వచ్చి పోయే ప్రజలకు సౌకర్యార్థం యురన్ టాయిలెట్లు రోడ్డు వెడల్పు ఫుట్బార్తు డ్రైనేజీ ఏర్పాటు చేసి వారు పడుతున్న మానసిక ఆందోళన నుండి విముక్తి కల్పించాలని లేనిపక్షంలో పట్టణ ప్రజలని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతావని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై ఎన్ వెంకట రాముడు. జోలపురం కాశి. ధృమూర్తి. నరసింహులు. తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో సిపిఐ నాయకుడు మృతి

### కుటుంబాన్ని పరామర్శించిన రాజకీయ పలు పార్టీ నాయకులు

**యాడికి అక్టోబర్ 30 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో ఉన్న సిపిఐ నాయకులు వద్దే బాలన్న గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం



విషయం తెలుసుకున్న ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు వైసీపీ సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్ రఫీ, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, బాలన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితోపాటు సిపిఐ మండల సహాయ కార్యదర్శి వద్దే రాముడు, సిపిఐ సీనియర్ నాయకులు శ్రీరా ములు , ఓబిరెడ్డి, జూటూరు బషీర్, జూటూరు అబ్దుల్ రజాక్ సిపిఐ యూత్ నాయకులు మహబూబ్ రబ్బాని, టిడిపి నాయకులు రూపునేని రాజశేఖర్, సిపిఐ నాయకులు గడి శివన్న ,బండారు రాఘవ, తదితరులు నివాళులర్పించారు.

## బోరుబావి మోటర్ల దొంగల అరెస్టు

**జగ్గయ్యపేట అక్టోబర్30 సూర్యన్యూస్** జగ్గయ్యపేట పరిసర ప్రాంత గ్రామాల్లో బోరు బావి మోటార్ల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లుగా



నందిగామ ఏసీపీ డాక్టర్ రవికిరణ్ తెలిపారు. ఈ విష యంపై జగ్గయ్యపేట సిఐ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహిం చారు. సిమ్మసత్తి నాగతిరుమల, బొజ్జగాని కేశవ, చీటిపొత్తుల చెన్నారావు, వేముల నాగరాజు అనే వ్యక్తులు ఎస్ఎంపేట, తిరుమలగిరి, బలుసుపాడు, పోచంపల్లి గ్రామాలలో 7 బోరు బావి మోటార్లను దొంగిలించారు. నిందితులను పట్టుకున్న చిల్లకల్లు ఎస్సైని, సిబ్బందిని ఏసీపీ అభినందించారు. మీడియా సమావేశంలో ఏసీపీ తోబాటుగా సిఐ వెంకటేశ్వరరావు, చిల్లకల్లు ఎస్సై సూర్యశ్రీనివాస్ పాల్గొన్నారు.

## త్రాగునీటి పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు

**మహానంది అక్టోబర్ 30 సూర్య న్యూస్** మండలంలోని బొల్లవరం గ్రామంలో తాగునీటి పైప్ లైన్ లీకేజీ కి సంబంధించి సోషల్ మీడియా లో మంగళవారం మరియు పత్రికల



లో బుధవారం వార్త కథనాలు వెలువడడంతో అధికారులు స్పందించారు. ఎట్టకేలకు గ్రామ కార్యదర్శి నాగరత్న పైప్లైన్ మరమ్మ తులను చేపట్టారు. పైప్ లైన్ లీకేజీ కారణంగా అక్కడ గుంత ఏర్పడి వాహనాలు ఇరుక్కోవడంతో పాటు అంతరాయం తరచు కలుగుచుండడంతో ఆ సమస్యను కూడా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. దీంతో గ్రామస్తులు అధికారులకు సత్వరం స్పందించి మరమ్మతులు చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# సామూహిక లక్ష్మీ కుబేర వ్రతం

**జగ్గయ్యపేట అక్టోబర్ 30 సూర్యన్యూస్** పట్టణంలో పెద్ద రామాలయంలో ధన త్రయోదశి సందర్భంగా బుధవారం సామూహిక లక్ష్మి కుబేర వ్రతం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు




పాల్గొన్నారు. కుబేర లక్ష్మి వ్రతమును గత 17 సంవత్సరములుగా కొనసాగిస్తున్నామని కార్యక్రమం నిర్వాహకులు కాకరపర్తి సోమేశ్వరరావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురువర్యులు శ్రీ గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు శివశ్రీ చిట్టా లక్ష్మీ నరసింహ శాస్త్రి వ్రత విశేషాలను తెలియపరిచారు. అందరికీ శుభాశీస్సులను అందించారు.

## బోగోలు మండలంలో రియల్ ఎస్టేట్ యజమానులు
# ఆగడాలు ఆపాలి

### జాయింట్ కలెక్టర్ కార్తిక్ కు దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లీ విన్నపం

**బోగోలు అక్టోబర్ 30 సూర్య న్యూస్** ఎస్సీ ఎస్టీ కాలనీలో చుట్టూ రియల్ ఎస్టేట్ యజమానులు వల్ల అనేక ఇబ్బందులు పెడుతున్నారని చెప్పారు. కావలి ఆర్డిఓ



కార్యాలయంకు విచ్చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తిక్ ను దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి వినతి పత్రాన్ని అందజేశారు. రియల్ ఎస్టేట్ దారులకు రెవెన్యూ యంత్రాంగం కొమ్ముకాస్తున్నారు. కోవూరు చెరువు భూముల్లో కూడా రియల్ ఎస్టేట్ యజమానులు భూములను ఆక్రమించారన్నారని తెలియజేశారు. ఏడు ఎకరాలు చెరువు భూమిలో కూడా రియల్ ఎస్టేట్ యజమానులు ఆక్రమించి ఉన్నారన్నారు. రెవిన్యూలో అధికారులు వారికి అండగా ఉన్నారన్నారు. ఎస్సీ ఎస్టీ కాలనీ చుట్టూ రియల్ ఎస్టేట్ యజమానులు ఆయా కాలనీలకు దారి లేకుండా చేస్తున్నానని ఆయన విన్నవించారు. తక్షణమే పరిశీలించి విచారణ జరిపించాలని ఆయన కోరారు.

## మునిసిపల్ కమీషనర్ ను అభినందించిన ఆర్టీసీ డియం

**కావలి అక్టోబర్ 30 సూర్య న్యూస్** ప్రధాన మంత్రి స్వనిధి లోన్స్ ఇప్పించడంలో బెస్ట్ పెరఫార్మెన్స్ అవార్డును రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ ద్వారా పొందిన



కావలి మునిసిపల్ కమీషనర్ శ్రావణ్ కుమార్ ను ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు అభినం దించారు. బుధవారం కావలి పురపాలక సంఘ కార్యాలయంలో కమీషనర్ కు పూలబోకె అందించి, అభినందనలు తెలిపిన డియం రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, శ్రావణ్ కుమార్ కు వచ్చిన అవార్డు పట్టణంలోని మిగతా అన్నీ శాఖల అధికారులకు స్పూర్తిని, ప్రేరణను కలిగిస్తుందనడంలో సందేహం లేదన్నారు. నిబద్ధతతో పనిచేసే అధికారులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అయన ధన్యవాదములు తెలిపారు.

# రైతులు విచక్షణారహితంగా పురుగుమందులు వాడరాదు

### మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర రెడ్డి

**మహానంది అక్టోబర్ 30 సూర్య న్యూస్:** రైతులు విచక్షణారహితంగా పురుగుమందులు వాడరాదని మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలంలోని మహానంది చెంచులక్ష్మి గూడెం, మసీదుపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వరి పంటలో సింథటిక్ పైరిత్రాయిడ్ మందులను పిచికారి చేస్తే, సుడిదోమ ఉధృతి ఎక్కువ అవుతుందన్నారు. నత్రజని ఎరువులు వాడటం వలన కూడా సుడిదోమ తీవ్రత పెరుగుతుందని తెలిపారు, పాము పొడ తెగులు ఉధృతి ఎక్కువగా ఉందని, నివారణకు లీటర్ నీటికి రెండు మిల్లీలీటర్లు హెక్సాకోనజోల్ లేదా రెండు మిల్లీలీటర్లు వాలిడా




మైసిన్ లేదా ఒక మిల్లి లీటర్ ప్రోపికోనజోల్ లేదా ఒక మిల్లి లీటర్ అజాక్సిస్ట్రోబిన్ తెగులు మందును పిచికారి చేయాలని రైతులకు తెలిపారు. వరి పంటలో ఆకు ముడత ఉధృతి ఎక్కువగా ఉందని, దీని నివారణకు ఇండక్సా కార్బ్ మందును ఒక మిల్లి లీటరు ఒక లీటర్ నీటికి లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మందును రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా క్లోరాంత్రినిలిప్రోలు 0.3 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి లేదా కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ ఫోర్ జి గుళికలు ఎకరాకు 8 కిలోలు చేసుకోవాలన్నారు. అగ్గి తెగులు నివారణకు గట్ల మీద కలుపును పూర్తిగా తీసివేయాలని, ముందు జాగ్రత్తగా సుడోమోనాస్ ఫ్లోరోసెన్స్ అనే జీవ శిలీంధ్ర నాశినిని పిచికారి చేసుకోవాలి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శ్రీనివాసరెడ్డి, వీఆర్వో నరసింహులు, గ్రామ వ్యవసాయ సహాయకులు వసుంధర, విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### 2లక్షల యాభై వేల రూపాయల

## సీఎంఆర్ఎఫ్ ఎల్.వో.సి అందజేత

**విజయవాడ అక్టోబర్ 30 సూర్య న్యూస్** పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ సితార సెంటర్ రామరాజు నగర్ కి చెందిన చుక్కా నాగరాజు తన బైపాస్ సర్జరీ కోసం తక్షణ



ఆర్థిక సాయంకై సీఎంఆర్ఎఫ్ కింద లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.వో.సి) కి ఎంపి కేశినేని శివనాథ్ సాయంతో అర్జీ పెట్టుకున్నారు...మంజూరైన రూ.2 లక్షల యాభై వేల రూపాయల ఎల్.వో.సి ని బుధవారం చుక్కా నాగరాజు కుమారుడు చుక్కా రాజ్ కుమార్ కి ఎంపి కార్యాలయ సిబ్బంది అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఎంపి కేశినేని శివనాథ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వో.ఎస్.డి వెంకటరత్నం, లైజనింగ్ ఆఫీసర్ వి.మోహనరావు, బాలినేని మోహనరావు పాల్గొన్నారు.

## కోవూరు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

- ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

**నెల్లూరు అక్టోబర్ 30 సూర్య న్యూస్** ప్రతి ఒక్కరి జీవితాల్లో విజ్ఞాన వెలుగులు నింపే దీపావళి విజయానికి ప్రతీక అని, కోవూరు ప్రజలందరి జీవితాల్లో దీపావళి సరికొత్త



వెలుగులు నింపాలని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని అన్నారు.కోవూరు నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరి జీవితంలో చెడు తొలగిపోయి అష్ట లక్ష్ములు నెలవై సకల శుభాలను, ధైర్యం, స్థైర్యం, విజయాలను చేకూర్చాలని ఆమె ఆకాంక్షించారు. జ్ఞానం, విద్య, బుద్ధి, సిరి సంపదలను, సుఖ సంతోషలను.. భోగ భాగ్యాలను ఆ మహాలక్ష్మీ అమ్మవారు అనుగ్రహించాలని కోరారు. ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సహకారంతో కోవూరు నియోజకవర్గంలోని అన్ని వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించి జిల్లాలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

### రూ..11.16 కోట్లతో ఆర్ అండ్ బి

## రోడ్లకు మరమ్మతులు

రెండు,మూడు రోజుల్లో పనులు మొదలు కావాలి

డిసెంబరు నెలాఖరు నాటికి పనులన్నీ పూర్తి కావాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు అక్టోబరు 30 సూర్య న్యూస్** : జిల్లాలో 412 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్లపై గుంతలు పూడ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.11.16 కోట్లు మంజూరు చేసిందని, ఈ



పనులు రెండు,మూడు రోజుల్లోపు మొదలు కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణంపై సంబంధిత శాఖ ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబరు చివరి నాటికి మరమ్మతు పనులను పూర్తి చేసి గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు...రోడ్లపై గుంతలు ఉండడం వల్ల కొన్ని చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ అంశానికి అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన రోడ్లపై గుంతలు పూడ్చే పనులను పూర్తి చేయాలని కలెక్టర్




ఆదేశించారు.ప్రధానంగా కోడుమూరు నుండి ఎమ్మిగనూరు వరకు ఉన్న రహదారిని టాప్ ప్రయారిటీ గా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.15 రోజుల తర్వాత రోడ్ల నిర్మాణానికి సంబంధించి పనుల వారీగా పురోగతిపై సమీక్షిస్తామని, అప్పటికి కచ్చితంగా పురోగతి చూపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.వర్షాల వల్ల 260.57 కి.మీ పొడవునా దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మత్తుల కోసం మరో రూ. 5.22 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని, నిధులు త్వరలో మంజూరు అవుతాయని, ఈ రోడ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండల కేంద్రాల నుండి గ్రామాలకు వెళ్లే 14 రోడ్ల నిర్మాణానికి సంబంధించి ఎన్ఆర్ఈజిఎస్ క్రింద ప్రతిపాదనలు పంపాలని ఆర్ అండ్ బీ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, ఈఈ సురేష్ బాబు, డిఈలు పాల్గొన్నారు.

### బోరు మోటర్ ను తగలబెట్టిన

## గుర్తుతెలియని వ్యక్తులు

**తిరుమలగిరి అక్టోబర్ 30సూర్య న్యూస్** మండల పరిధిలో ని తొండ గ్రామ పరిధిలోని భూమిలో బోరు మోటర్ ను గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారని బాధితులు



కారుపాతుల నరేష్, నర్సయ్య లు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మాకు ఉన్న రెండు ఎకరాల 18 గుంటల భూమిలో వేసుకున్న బోరు మోటర్ ను మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తగలబెట్టారని అన్నారు. వాటి విలువ దాదాపు లక్ష రూపాయలకు పైగా నష్టం జరిగిందని వాపోయారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేశామని తెలిపారు.

# దళిత యువకుడు ఉమేష్ పై దాడి చేసిన వారిని శిక్షించాలి

### నిందితులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి...ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులుముత్యాల గాదిలింగ డిమాండ్

**రాయలసీమకోఆర్డినేటర్ అక్టోబర్30 సూర్య న్యూస్** దళిత ఉమేష్ పై అగ్రవర్ణాలు విచక్షణ రహితంగా దాడి చేయడం బాధాకరమని, వెంటనే ఉమేష్ పై దాడి చేసిన వారిని శిక్షించాలని, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదలింగ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం సూర్య వెలుగు తెలుగు దినపత్రిక రాయలసీమ కోఆర్డినేటర్ తో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదలింగ మాట్లాడుతూ, దళిత ఉమేష్ పై దాడి చేస్తే ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే పోలీసు అధికారులు దళిత ఉమేష్ పై దాడి చేసిన నిందితులను పట్టుకుని ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని దళిత ఉమేష్ కు న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం అన్నారు. హలహర్వి మండలం గూళ్యం గ్రామానికి చెందిన దళిత వర్గాన్నికి చెందిన ఉమేష్ యువకుడు పై అదే గ్రామానికి చెందిన కొందరు బోయ కులస్తులు అకారణంగా కట్టెలతో దాడి చేసి తీవ్రంగా గాయపరచడం ఆదోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు అన్నారు. ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా





బాధితుడు ఉమేష్ తో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించారు..స్వాతంత్రం వచ్చి దాదాపు 75 ఏళ్ల గడిచిన నేటికీ గ్రామాలలో దళితులపై దాడులు ఆమానుశాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.దళితుల కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ యదేచ్ఛగా తాడులు జరుగుతున్నాయన్నారు. ఉమేష్ పై దాడికి పాల్పడ్డ నిందితులను గుర్తించి తక్షణమే సదర్ నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు,హత్యాయత్నం కేసు నమోదు చేసి డిమాండ్ కు పంపాలన్నారు..అలాగే ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయం అందేలా చూస్తామని బాదిత ఉమేష్ కుటుంబానికి ఆయన హామీ ఇచ్చారు.లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఉమేష్ నుపరామర్శించిన వారిలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఉచ్చిరంగప్ప, గంగాధర్,మణికంఠ,మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని హుండీ లెక్కింపు

**మహానంది అక్టోబర్ 30 సూర్య న్యూస్** మహానంది దేవస్థానంలో కానుకలుగా వచ్చిన హుండీ లెక్కింపు ద్వారా రూ.30,23,514 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈ.వో



నల్లగాలువ.శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఈవో మాట్లాడుతూ ప్రధాన ఆలయాల్లో భక్తులు 50 రోజులపాటు సమర్పించిన, హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలోని, అభిషేక మండపంలో సిబ్బందితో లెక్కించామన్నారు. స్వామి, అమ్మవారి ఆలయాలలోని హుండీలతో పాటు ఉభయ దేవాలయాల ఉండి లెక్కింపు నిర్వహించగా మహానంది దేవస్థానానికి రూ.30,23,514 లక్షలు వచ్చిందన్నారు.ఆలయాల ద్వారా రూ.29,28,740 వేలు అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.78,712 వేలు గోసంరక్షణ ద్వారా రూ.16,062 వేలు,వచ్చినట్లు ఈ.వో. ఎన్. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖా నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సి.సురేఖ, మహానంది దేవస్థానం ఏ.ఈఓ.వై .మధు,టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ఆర్.ఎస్ శ్రీనివాసులు ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, భ్రమరాంబిక, సేవా సమితి, తిరుమల బాలాజీ, సేవా సమితి,బాలాజీ సేవా సమితి సేవకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రతి ఇంట చిరుదివ్వెల

## కాంతులు వెలగాలి

కావలి పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు.

వైఎస్ఆర్సీపీ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి


**నెల్లూరు అక్టోబర్ 30 సూర్య న్యూస్** చీకట్లను పారదోలుతూ వెలుగులు నింపే పండుగ దీపావళి అని, ప్రతి ఇంట చిరుదివ్వెల కాంతులు వెలుగులీనాలని కావలి వైఎస్ఆర్సీపీ



ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం దీపావళి సంద ర్భంగా కావలి పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతికూల శక్తులు తొలగిపోయి నూతన వెలుగులు అందరి జీవితాల్లో రావాలని ఆయన ఆకాంక్షించారు. చెడుపై మంచి విజయం, అజ్ఞాన చీకటి నుండి విముక్తిని సూచిస్తుందని పేర్కొన్నారు. దీపావళి దివ్యకాంతులతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, సిరి సంపదలు, సౌభాగ్యం, సమృద్ధి, స్నేహం వెల్లివిరియాలని ఆ భగవంతున్ని ఆశీస్సులు కావలి పట్టణ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ప్రజలు బాణాసంచా కాల్చే సమయంలో ప్రమాదాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే బాణాసంచా కాల్చే సమయంలో కాటన్ బట్టలు ధరించాలని ,అలాగే చిన్నపిల్లలు పై తల్లిదండ్రులు తగిన దృష్టి పెట్టాలని చెప్పారు.. అలాగే బోగోలు దగదర్తి అల్లూరు కావలి పరిసర ప్రాంత వైయస్ఆర్సీపీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఆనందమయ దీపావళిని జరుపుకోవాలని కోరారు.

## జలవనరుల మంత్రిని కలిసిన ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట అక్టోబర్ 30 సూర్యన్యూస్** జల వనరుల శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో రైతు నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంత్రి నిమ్మల రామానాయుడును బుధవారం కలిసారు.జగ్గయ్యపేట నియోజకవర్గానికి




సంబంధించి గత ప్రభుత్వ హయంలో నిలుపుదల చేసిన ముక్త్యాల ఎత్తి పోతల పథకం తిరిగి పునః ప్రారంభించాలని, కంచల– వేదాద్రి ఎత్తిపోతల పథకం మేజర్ రిపేర్లు వెంటనే చేపట్టి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని, పోలంపల్లి డ్యామ్ ప్రాజెక్ట్ క్రొత్త డిజైన్ సక్రమంగా లేనందున పాత డిజైన్ ప్రకారం నిర్మాణం పూర్తి చేసి రైతులకు మేలు చేసే విధంగా వెంటనే పనులు చేపట్టాలని, ఈ మూడు పథకాలకు సంబంధించి వెంటనే నిధులు మంజూరు చేయాలని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కోరారు.ఈ కార్యక్రమంలో వేగినేటి గోపాలకృష్ణమూర్తి, పొన్నం నరసింహారావు, విశ్వనాథం, బాలాజీ, కృష్ణారావులు పాల్గొన్నారు.

### శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి

### దేవస్థానం కార్తీక మాసం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన

## దేవాదాయ శాఖ కమిషనర్

**విజయవాడ అక్టోబర్ 30 సూర్య న్యూస్** దేవాదాయ ధర్మాదాయశాఖదేవస్థానం విజయవాడ వన్ టౌన్ బ్రాహ్మణ వీధిలో ఉన్నటువంటి శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం పాత శివాలయం నందు.2.12.24 నుండి 1.12.24. వరకు జరగను కార్తీక మాసం ఆహ్వాన



పత్రిక ను గొల్లపూడి దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో కమిషనర్ శ్రీరామ సత్యనారాయణ. చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ బొమ్మ మధు, ఆలయ ఈవో.నటరాజ్ షణ్ముఖ.ఆలయ అర్చకుడు నాగరాజు మరియు నాగోతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా తమ తమ గ్రామాల్లో జీవించాలి

**సోమందేపల్లి అక్టోబర్ 30 సుర్య న్యూస్** క్షణికావేశాలకు లోనై గ్రామాల్లో ఘర్షణలకు దిగకుండా ప్రశాంతంగా జీవించాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం రాత్రి



రంగేపల్లి గ్రామంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాంపై గ్రామస్థులకు పోలీసులు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేసుకోకుండా వాస్తవంగా వివక్షతకు గురై ఉంటే ఫిర్యాదులు చేయాలన్నారు. చట్టాలపై అవగాహన కల్గి ఉండి అన్యాయం జరిగినప్పుడు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎక్కడైనా కులవివక్ష కు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.సోదర భావం తో అన్ని వర్గాల వారు కలిసి మెలిసి జీవించాలని తెలిపారు. కార్యక్రమం లో సర్పంచ్ నరసింహులు, ఎస్ఐ రమేష్ బాబు, మాజీ జెడ్పీటీసీ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో వరుస దొంగతనాలు

### దొంగతనానికి పాల్పడిన ఐదుగురు నిందితులు అరెస్టు

### నిందితుల వద్ద నుంచి15,35,000 నగదు, మూడు సెల్ ఫోన్స్ స్వాధీనం...డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 30 సూర్య న్యూస్** : మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలోని నిర్మాణంలో గల యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో కాంట్రాక్ట్ కంపనీ బి హెచ్ ఈ ఎల్ నందు దొంగతనానికి పాల్పడి పరారీలో ఉన్న ఉత్తర ప్రదేశ్ కు చెందిన రంజిత్ కుమార్ వర్మ,అభయ్ ప్రతాప్ మౌర్య అను వ్యక్తులను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవడం జరిగిందని మిర్యాలగూడ డి.ఎస్.పి మీడియా సమావేశంలో వెల్లడించారు.వారిని విచారించగా ఇట్టి వై టి పిఎస్ ప్లాంట్ కు సంబందించిన మరికొన్ని దొంగతనాలు వెలుగులోకి వచ్చాయి.ఇదే క్రమంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ సంస్థ అయినటువంటి బి హెచ్ ఈ ఎల్ కు చెందిన సబ్ –కాంట్రాక్ట్ కంపనీ అయిన దుర్గ క్రేన్ సర్వీసెస్ వారు కొన్ని అల్యూమినియం రోల్స్ కూడా దొంగతనానికి గురైనట్లు గుర్తించారు.ఇట్టి విషయంలో విచారణ జరపగ గతంలో దొంగతనానికి పాల్పడి అరెస్టు అయిన షేక్ మునీర్,కంబాల అశోక్, షేక్ మహమ్ముద్, షేక్ యాకూబ్ పాషా లతో పాటుగా ఇర్కిగూడెం గ్రామానికి చెందిన గోపిశెట్టి



అజయ్,పసుపులేటి కోటేశ్వర్ రావు,పుల్లయ్య అను వ్యక్తులను ఇట్టి కేసులో నిందితులుగా గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని పేర్కొన్నారు. సదరు వ్యక్తులు బి హెచ్ ఈ ఎల్ యార్డ్ పరిసర ప్రాంతాలలో అన్ లోడ్ చేసినటువంటి స్టోర్ యార్డ్ నందు అల్యూమినియం వస్తువులను దొంగిలించి వాటిని హైడ్ర ల ద్వారా తమ యొక్క వాహనలలో లోడ్ చేసుకొని బయట సుమారు ఒక అల్యూమినియం రోల్ విలువ 6.5 లక్షలు ఉండగా దానిని వీరు దొంగిలించి బయట ఒక లక్ష రూపాయల చొప్పున పాత ఇనుము షాప్ వ్యాపారులైన షేక్ శర్ఫుద్దీన్, ఖైరుద్దేన్, ముజీబ్, వహీద్ అలీ వ్యక్తులకి అమ్మి సొమ్ము చేసుకొని పంచుకున్నారు.ఇట్టి కేసులో ప్రస్తుతం అయిదుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగినది. అదేవిదంగా మరొక 10 మంది నేరస్తులను అరెస్టు చేసి, మరి కొంత విలువ గల ప్రాపర్టీ ని రికవరీ చేయవలసి ఉంది.సదరు వ్యక్తులు సుమారు రెండు సంవత్సరాలుగా ఇట్టి దొంగతనాలకు పాల్పడుతున్నట్టు గుర్తించామన్నారు. నిందితుల నుండి 15,35,000 నగదు,మూడు సెల్ ఫోన్స్ స్వాధీన పరచుకున్నట్లు డి.ఎస్.పి రాజశేఖర్ రాజు మీడియా ముందు వెల్లడించారు.ఈ కేసును చేదించిన మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు, సిసిఎస్ సి ఐ జితేందర్ రెడ్డి, సిసిఎస్ ఏ ఎస్ ఐ అఫ్జల్ అలీ, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి, పుష్ప గిరి,ఇమ్రాన్, వహీద్, లింగారెడ్డి, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు సిబ్బందిని అభినందించారు.


# ప్రతి ఇంట చిరుదివ్వెల కాంతులు వెలుగులీనాలి - ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు అక్టోబర్ 30 సూర్య న్యూస్** చీకట్లను పారదోలుతూ వెలుగులు నింపే పండుగ.. దీపావళి అని, ప్రతి ఇంట చిరుదివ్వెల కాంతులు వెలుగులీనాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతికూల శక్తులు తొలగిపోయి నూతన వెలుగులు అందరి జీవితాల్లో రావాలని ఆయన ఆకాంక్షించారు. చెడుపై మంచి విజయం, అజ్ఞాన చీకటి నుండి విముక్తిని సూచిస్తుందని పేర్కొన్నారు. దీపావళి దివ్యకాంతులతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, సిరి సంపదలు, సౌభాగ్యం, సమృద్ధి, స్నేహం వెల్లివిరియాలని... ప్రజలందరిపై ఆ మహాలక్ష్మి అమ్మవారి కటాక్షం మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ... ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న పేదల పక్షపాతి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పై అమ్మవారి ఆశీసులు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు బాణాసంచా కాల్చే సమయంలో ప్రమాదాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆనందమయ దీపావళిని జరుపుకోవాలని సూచించారు.



## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వైకాపా మండల గౌరవ అధ్యక్షుడు టోపీ యూసుఫ్ బాషా

**దేవనకొండ అక్టోబర్ 30 సూర్య న్యూస్** ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని వైకాపా మండల గౌరవ అధ్యక్షుడు టోపీ యూసుఫ్ బాషా మండల ప్రజలకు దీపావళి



శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక గా జరుపుకుంటున్న దీపావళి పండుగ సందర్భంగా ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగి,వెలుగులు నిండాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో విరాజిల్లాలని వారు ఆకాంక్షించారు. పెద్దల సమక్షంలో పిల్లలు బాణాసంచాను కాల్చే విధంగా చూసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా సురక్షితమైన వాతావరణంలో దీపావళి పండుగను జరుపుకోవాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు అక్టోబర్ 30 సూర్య న్యూస్** ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక గా జరుపుకుంటున్న దీపావళి పండుగ సందర్భంగా ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగి,వెలుగులు నిండాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో విరాజిల్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు.పెద్దల సమక్షంలో పిల్లలు బాణాసంచాను కాల్చే విధంగా చూసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా సురక్షితమైన వాతావరణంలో దీపావళి పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ, ఎస్టీల నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలి

**షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహాకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**అనంతపురం :** షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహాకారాలను నిష్పక్షపాతంగా పూర్తిస్థాయిలో అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాంఘిక / గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖర్చు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. మెప్మా శాఖ పరిధిలో బ్యాంకు లింకేజీకి సంబంధించి ఎస్సీ, ఎస్టీలకు మరింత లబ్ధి చేకూర్చాలని, పీఎం స్వానిధి కింద మరింత దృష్టి సారించి రుణాల మంజూరులో లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఎవరు బడి బయట ఉండకుండా బడిలో ఉండేలా చూడాలన్నారు. బలహీన వర్గాలకు సహాయం చేయాలని, ఉద్యాన శాఖ కింద పథకాల లబ్ధి చేకూరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన పథకాల లబ్ధి 100 శాతం అందించాలని, వచ్చే మార్చి 31వ తేదీ నాటికి పూర్తి లక్ష్యాన్ని చేరుకోవాలని, ప్రతి రెండు నెలలకు కూడా పథకాల అమలు పురోగతిలో ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన లబ్ధి తప్పనిసరిగా అందించాలన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం రెగ్యులర్, కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాల నియామకాలను చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఆయా శాఖలలో స్పష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎస్టీ కార్పొరేషన్ ఈడి, జిల్లా సిరికల్చర్ అధికారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పట్టు పరిశ్రమ షెడ్ల నిర్మాణ లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. బ్యాక్ యార్డ్ పౌల్ట్రీకి సంబంధించి డిఆర్డిఏ పిడి, ఎస్టీ కార్పొరేషన్ శాఖల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి కేటాయించిన లక్ష్యాన్ని వచ్చే డిసెంబర్ నాటికి పూర్తిస్థాయిలో చేరుకోవాలన్నారు. హౌసింగ్ కింద ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు స్వయం సహాయక సంఘాలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని, రుణాలు మంజూరు చేసి లక్ష్యాలను చేరుకునేందుకు వేగంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లా పరిషత్ నుంచి ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రావాల్సిన నిధులు అందించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు, పాఠశాలలు, హాస్టల్ లలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ హాబిటేషన్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిసి రోడ్లు, బీటీ రోడ్లు, ఇళ్ల నిర్మాణం, కుళాయిల ఏర్పాటు, అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నవంబర్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీ సజావుగా చేపట్టాలని, పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా టాప్ త్రీ లో ఉండాలన్నారు. పెన్షన్ల పంపిణీ పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని డిఆర్డిఏ పిడిని ఆదేశించారు.

# నీటి వనరులు ,నీటి పరివాహక ప్రాంతాలు ఆక్రమణలకు గురికారాదు

**జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య**





**కర్నూలు అక్టోబర్ 30 సూర్య న్యూస్** జిల్లాలోని నీటి వనరులు మరియు నీటి పరివహక ప్రాంతాలు ఎట్టి పరిస్థితుల్లో ఆక్రమణలకు గురికారాదని మరియు ఆక్రమించబడిన వాటిని విడుదల చేయించాలి అని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రెవిన్యూ , ఇరిగేషన్ ,మున్సిపల్ మరియు సర్వే మొదలగు సంబంధిత అధికారుల తో జిల్లా జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించి నదులు , వంకలు , కెనాల్ మొదలగు నీటి వనరులు మరియు నీటి పరివాహక ప్రాంతాల లో జరిగిన ఆక్రమణలు వాటిపై తీసుకున్న చర్యల గురించి సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు జారీ చేశారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రత్యక్షంగా ఈ ఆక్రమణలపై నివేదిక కోరుతున్నారని , ఈ విషయంపై సీసీ ఎల్ ఏ తగు ఆదేశాలు ఇచ్చారని వాటి ప్రకారం అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నీటి వనరులు ఆక్రమణలకు గురి అయినప్పుడు జరిగే విపత్తు ఏ విధంగా ఉంటున్నది అన్న విషయం ఈ మధ్య జరిగిన విజయవాడ మరియు అనంతపురం లలో జరిగిన సంఘటనలు ఉదాహరణలుగా ఉన్నాయని , ఎంత తీవ్ర నష్టం జరిగింది అన్న విషయం అందరికీ తెలుసునని కావున మన భావితరాలు ఈ సమస్యలను ఎదుర్కొనకుండా ఉండాలంటే నీటి వనరులు , నీటి పరివాహక ప్రాంతాల ఆక్రమణ జరగకుండా చూడవలసిన బాధ్యత మనందరి మీద ఉందని అందుకు అందరూ కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సూచించారు.కర్నూలు లో హంద్రీ నదీ పరివాహక ప్రాంతంలో ఆక్రమణలు జరిగి ఉన్నాయి అని, వీటిని గుర్తించడానికి ఇరిగేషన్ , రెవెన్యూ ,మున్సిపల్ మరియు సర్వే అధికారులు సమిష్టిగా కృషిచేసి ఐదు టీములు ఏర్పాటు చేసుకొని ఫీల్డ్ సర్వే , సోషియో ఎకనామిక్ సర్వే , ఎన్యుమరేషన్ మరియు స్టోన్ ప్లాంటేషన్ చేసుకుని నదిలో బఫర్ జోన్ ని ఏర్పాటు చేసే కార్యక్రమం ఒక నెల రోజులలో పూర్తిచేసుకుని ఆక్రమణలకు గురి అయిన వారికి సెక్షన్ 7 క్రింద నోటీసులు అందజేసి ఆక్రమణలు విడిపించాలని ఆదేశించారు. సోషియో ఎకనామిక్ సర్వే ప్రకారం వారికి రిహాబిలిటేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకునే విధంగా సర్వేలు ఉండాలని కోరారు.అదేవిధంగా పత్తికొండ ,కోడుమూరు ,ఆదోని ,కోసిగి , గోనెగండ్ల ,ఎమ్మిగనూరు మొదలగు మండలాలలో కూడా పై విధమైన సర్వేలు నవంబర్ 15 లోపల నిర్వహించి నీటి పరివాహక మరియు నీటి వనరుల కు బఫర్ జోన్లు ఏర్పాటు చేసి స్టోన్స్ ప్లాంటేషన్ చేసి సెక్షన్ 7 క్రింద నోటీసులు అందించి ఆక్రమణ తొలగించి భావితరాలకు ఇబ్బందులు లేకుండా చూడవలసిందిగా ఆదేశించారు.బాధితులకు రిహాబిలిటేషన్ కూడా కల్పించే చర్యలు ఉండాలని సూచించారు.ఈ సమావేశానికి డిఆర్ఓ సి. వెంకటనారాయణమ్మ , కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్ , ఇరిగేషన్ ఎస్సీ బాలచంద్రారెడ్డి ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణరెడ్డి ,కల్లూరు తాహశిల్దారు ఆంజనేయులు ,కర్నూలు అర్బన్ తాహశిల్దారు వెంకటలక్ష్మి ,ఎడి సర్వే ముని కన్నన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశానికి ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ,పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశము లో పాల్గొని జాయింట్ కలెక్టర్ కు వివరాలు తెలియజేశారు.

# స్వపక్షం, ప్రతిపక్షం అంతా ప్రజాపక్షమే

**పలు ప్రజా సమస్యలపై నిలదీసిన కౌన్సిలర్లు**

**చిలకలూరిపేట అక్టోబర్ 30సూర్య న్యూస్** స్వపక్షం, ప్రతి పక్షం అనే తేడా లేకుండా బుధవారం నిర్వహించిన మున్సిపల్ సమావేశంలో అంతా ప్రజాపక్షం అంటూ పలు ప్రజా సమస్యలపై కౌన్సిల్ సభ్యులు ధ్వజమెత్తారు. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో మున్సి పల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావే శానికి ముందు పదో వార్డు షేక్ మౌలాలి ప్రతిపాదన మేరకు ఇటీవల మరణించిన రతట్‌టాటాకు సమావేశం ఒక నిమిషం మౌనం పాటించింది.



**పట్టణ ప్రణాళిక విభాగంలో అవినీతి:-** ఎజెండా చదవడం పూర్తి కాగానే టీడీపీ కౌన్సిలర్ శివకుమారి పట్టణ ప్రణాళిక విభాగంలో తీవ్రమైన అవినీతి జరుగుతుందని, ప్లాను కావాలంటే అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తారన్నాంటూ ఆరోపణలకు దిగారు. అధికారుల అజమాషి లేకపోవడంతో తీసుకున్న ప్లానుకు విరుద్ధంగా కట్టడాలు నిర్మితమౌతున్నాయని, కాల్వలను సైతం అతిక్రమించి కట్టడాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ సమాధానం ఇస్తూ తాను బాధ్యతలు స్వీకరించిన అనంతరం పట్టణ ప్రణాళిక విభాగం కు సంబంధించిన వెబ్‌సెట్ నిలిచిపోయిందని, ఒక్క ప్లాను కూడా మంజూరు చేయలేదన్నారు. అవినీతికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా తనకు నేరుగా తెలియజేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కట్టడాలు ప్లాన్లకు విరుద్ధంగా నిర్మితమౌతున్న విషయం తన దృష్టికి వచ్చిందని దీనిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ గతంనుంచి తాను ప్రస్తవిస్తున్న అనేక సమస్యలు అపరిష్కృతంగానే మిగిలి ఉన్నాయని ఆరోపించారు. పట్టణంలో బస్ స్టాప్‌ల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థల సహాయం తీసుకుందామని సూచించారు. వైసీపీ కౌన్సిలర్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణానికి చెందిన మురుగు గణపవరంను ముంచేత్తుతుందని, పలు మార్లు ఈ విషయంపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇందుకు డీఈఈ రహీం సమాధానం చెబుతూ ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించటానికి రోడ్డుకు ఇరువైపులా కాల్వల నిర్మాణం చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడించారు. వైసీపీ కౌన్సిలర్ వడితే కోట్యానాయక్ మాట్లాడుతూ తమ వార్డు పరిధిలో లీకుల సమస్య తీవ్రంగా ఉందని, నీరు కలుషమై వ్యాధులు వాప్తి చెందే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కుక్కల సమస్య తీవ్రంగా ఉందని వీటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై బేరింగ్ మౌలాలి సైతం కల్పించుకొని గతం నుంచి ఈ సమస్యపై మాట్లాడుతున్నా పట్టించుకోవడం లేదని మండి పడ్డారు. పలువురు కౌన్సిలర్లు పట్టణంలో పెరుగుతున్న జ్వరాలు, తాగునీటి ఎద్దడి తదితర సమస్యలపై స్పందించారు.

# విజ్ఞానాన్ని, విజ్ఞాన సంపదను పెంచుకునే ప్రదేశాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం


**ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆలోచన విధానం అద్భుతం**

**రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**కావలి అక్టోబర్ 30సూర్య న్యూస్** విజ్ఞానాన్ని, విజ్ఞాన సంపదను పెంచుకునే ప్రదేశాన్ని కావలి పట్టణంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి రామ నారాయణ రెడ్డి కావలి లోని సెల్ఫీ పాయింట్ ను స్థానిక ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తో కలిసి సందర్శించారు. కావలి కి విచ్చేసిన మంత్రి గారికి కావలి ఎమ్మెల్యే, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. సెల్ఫీ పాయింట్ లోని మహనీయుల విగ్రహాలను, ఐ లవ్ కావలి చిహ్నాన్ని చూసి మంత్రి గారు హర్షం వ్యక్తం చేశారు. సరదాగా అందరితో కలిసి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సెల్ఫీలు దిగి అందరినీ అలరించారు. 100 అడుగుల ఎత్తులోని జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఐ లవ్ కావలి అనే నూతన ఒరవడిని సృష్టించి, కావలి వాసుల మనోభావాలకు అద్దం పట్టేలా ఒక నూతన అనుభూతిని కలిగే విధంగా ఈ రోజు ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. జలదంకి మండల పరిషత్ అధ్యక్షులు గా ఎన్నిక కావడానికి నేను ఎంతో కృషి చేసానని తెలిపారు. రాజకీయ రంగ ప్రవేశం చేసిన క్రిష్ణారెడ్డి ఈనాడు వ్యాపారవేత్తగా ఎదిగి ప్రజాస్వామ్య వ్యవస్థలో తన ఉనికిని కాపాడుకుంటూ ఇవాళ శాసనసభ్యుడిగా ఎదిగారన్నారు. ఈ రోజు నేను క్రిష్ణారెడ్డితో రావడం అనేది ఎంతో అరుదైనదన్నారు. సెల్ఫీ పాయింట్ ను ఐ లవ్ కావలి క్రిష్ణారెడ్డి అని పిలిస్తే బాగుంటుందన్నారు. కేవలం జాతీయ జెండాని పెట్టడమే కాకుండా మహనీయుల విగ్రహాలు పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్టీరామారావు దగ్గర నుంచి నేటి చంద్రబాబునాయుడు వరకుఅందరిరాజకీయనాయకులు, మహాత్మాగాంధీ మొదలు మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు వరకు ఏర్పాటు చేసి ఒక విజ్ఞాన కేంద్రంగా చేశారని కొనియాడారు. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆలోచనా విధానం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, జనసేన కావలి ఇంచార్జి అలహరి సుధాకర్, బీజేపీ నాయకులు కందుకూరి సత్యనారాయణ, సీవీసీ సత్యం, తదితరులు పాల్గొన్నారు.






# అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కుటుంబానికి అండగా నిలిచిన.... రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

**పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత**

**తూర్పుగోదావరి /గోకవరం అక్టోబర్ 30సూర్య న్యూస్:** ప్రమాదవశాస్తూ జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాసులైన ఓ దళిత కుటుంబానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అండగా నిలిచారు.వారికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి, నేనున్నానంటూ భరోసా కల్పించారు. గోకవరం సంజీవయ్య నగర్ కి చెందిన బెల్ల వెంకయమ్మ కి చెందిన పురే గుడిసె అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. కట్టుబట్టలతో నిరాశులయ్యారు.ఈ విషయాన్ని దళిత నాయకుడు వరసాల ప్రసాద్, దళితులు రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన బుధవారం వారి వద్దకు వెళ్లి పరామర్శించి, తక్షణ సాయం కింద పదివేల రూపాయల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతి, మతం, కులం అనే బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు మనిషిగా బ్రతకాలని, కష్టాలో ఉన్న తోటి వారికి అండగా నిలవాలనే సంకల్పంతో విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అనే సంస్థను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు.ముఖ్యంగా దళితులకు ఏ కష్టం వచ్చినా తాను ఎప్పుడు ముందుంటానన్నారు.దళితురాలు బెల్ల వెంకాయమ్మ ఇల్లు కాలిపోయి కుటుంబం నిరాశులయ్యారని, ఇది చాలా బాధాకరమైన విషయం అన్నారు.వారికి పది వేల రూపాయలు సహాయం చేశానని,అన్ని విధాల సహాయం చేస్తానని భరోసా ఇచ్చారు.అలాగే ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.గోకవరం తో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి కష్టం వచ్చినా ఆదుకునే వ్యక్తిగా తాను ఎల్లప్పుడూ ఉంటానని అన్నారు.కుల, మత పార్టీలకతీతంగా మానవత్వం అనే భావనతో ప్రతి ఒక్కరం జీవిద్దామని అన్నారు.

